ANN తెలుగు
Follow: @ANNTELUGU
25-09-2025
# మహా పత్రిక
గురువారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 291 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




ఢిల్లీలో డీసీసీ పరిశీలకులకు నియామక ప్రక్రియపై

## నేడు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో సమావేశం

హైదరాబాద్, మహా : ఢిల్లీలో డీసీసీ పరిశీలకులకు నియామక ప్రక్రియలపై లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ఆధ్వర్యంలో దిశా నిర్దేశ సమావేశం జరగనుంది. తెలంగాణ డీసీసీ నియామకాల కోసం 22 మంది పరిశీలకులను ఏఐసీసి నియమించింది. వారికి గురువారం ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం ఇందిరా భవన్ లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ పాల్గొననుండగా, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్.. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హాజరవుతారు. డీసీసీ నియామకాలకు సంబంధించిన సంస్థాగత నిర్మాణ అంశాలను పరిశీలకులకు ఏఐసీసీ పెద్దలు వివరించనున్నారు. దసరా పండుగ తర్వాత అక్టోబర్ 4వ తేదీ నుంచి క్షేత్ర స్థాయి పరిశీలనకు పరిశీలకులు వెళ్ళనున్నారు. సుమారు 10 రోజుల పాటు జిల్లాలో పర్యటనలు చేసి సమగ్ర సమాచారాన్ని పరిశీలకులు సేకరించనున్నారు.డీసీసీ అధ్యక్షుల నియామకాల కోసం ఏఐసీసీ పొందుపరిచిన నిబంధనల మేరకు మంచి అభ్యర్థులను పరిశీలకులు సిఫార్సు చేయనున్నారు.

టాప్ న్యూస్

దేశంలో భారీగా మెడికల్ సీట్ల పెంపు
- కేంద్ర క్యాబినెట్ నిర్ణయం

02



సాయిపల్లవికి తమిళనాడు ప్రభుత్వ అవార్డ్
- అనిరుధ్, ఎస్.జె. సూర్యకు కూడా

02



ఓజీకి హైకోర్ట్ షాక్
- టికెట్ ధరల పెంపు ఉత్తర్వులు రద్దు

02



SRI GOLD
TRUSTED GOLD BUYERS
బంగారం ధరలు

| | |
|---|---|
| 24 క్యారెట్ | 1,15,690 |
| 22 క్యారెట్ | 1,06,050 |
| సిల్వర్ (కేజీ) | 1,40,000 |

గ్రూప్-1కు లైన్ క్లియర్!

వివరాలు 2లో

# స్థానికానికి.. సై

## రిజర్వేషన్‌లు సిద్ధం చేసిన అధికార యంత్రాంగం

### 2011 లెక్కలు.. 2024 లెక్కలపై గందరగోళం

హస్తానికి అనుకూలంగా పల్లెలు.. సర్కారుకు క్షేత్రస్థాయి నివేదికలు

బీసీ రిజర్వేషన్లపై కోర్టులో పిటిషన్.. పిటిషనర్ పై హైకోర్టు ఆగ్రహం

**హైదరాబాద్, మహా:**

స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సై అంటున్నాయి. రాష్ట్రంలో జిల్లా పరిషత్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలను ఖరారు చేసి రాష్ట్ర ప్రభుత్వం జులై నెలలో మొదటి ఘట్టం పూర్తి చేసింది. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా 5,773 ఎంపీటీసీ స్థానాలు, 566 జడ్పీటీసీలు, 31 జిల్లా పరిషత్‌లు, 12,778 పంచాయతీలు, 1.12 లక్షల వార్డులను ఖరారు చేస్తూ పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 353, అతి తక్కువగా ములుగులో 83 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 71 పంచాయతీలు మున్సిపాలిటీల్లో విలీనం కావడంతో పాటు కొత్త మండలాల ఏర్పాటుతో పంచాయతీరాజ్ శాఖ పునర్వ్యవస్థీకరించి జులైలో ఖరారు చేసింది. ఇపుడు గ్రామీణ స్థానిక సంస్థల్లో ఎన్నికల నిర్వహణ కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల నిర్ధారణ ప్రక్రియ పూర్తయింది. వార్డు సభ్యులు మొదలు కొని జడ్పీ ఛైర్‌పర్సన్ల వరకు కేటాయింపులను అధికారులు పూర్తిచేశారు.

మిగతా 2లో



ఆదిలాబాద్ టౌన్‌లో

## బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పిన మూడు వార్డుల అధ్యక్షులు

కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక



02



కరీంనగర్ టౌన్ నుండి గులాబీ గూటికి

## డాక్టర్ గోగుల గౌతమీరెడ్డి

కేటీఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి..

డాక్టర్ దంపతులకు కేటీఆర్ ఆహ్వానం

03



# గ్రూప్-1కు లైన్ క్లియర్!

- సింగిల్ బెంచ్ తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే
- నియామకాలు చేపట్టుకోవచ్చని న్యాయస్థానం స్పష్టం
- టీజీపీఎస్సీకి హైకోర్టులో రిలీఫ్.. తదుపరి విచారణ వచ్చే నెల 15కు వాయిదా
- గ్రూప్1 మెయిన్స్ మెరిట్ లిస్ట్ రద్దు చేస్తూ తీర్పు ఇచ్చిన ఉన్నత న్యాయస్థనం

**హైదరాబాద్, మహా:** గ్రూప్1 అంశంలో టీజీపీఎస్సీ హైకోర్టులో ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. గ్రూప్ 1 నియామకాలు చేపట్టుకోవచ్చని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను వచ్చే నెల 15కి వాయిదా వేసింది. గ్రూప్1 తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్‌ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పు వెలువరించింది. మెయిన్స్ జవాబు పత్రాలను 8 నెలల్లో పునఃమూల్యాంకనం చేయించాలని.. లేదంటే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. దీనిపై నేడు హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ''తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మెయిన్స్ పత్రాలను పునఃమూల్యాంకనం చేయాలని ఆదేశించింది. 8 నెలల్లోపు చేయకపోతే మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని స్పష్టం చేసింది. 2011లో గ్రూప్1 నిర్వహించారు. ఆ తర్వాత 2022లో నిర్వహిస్తే సుప్రీంకోర్టు రద్దు చేసింది. 14 ఏళ్ల తర్వాత గ్రూప్1 నియామకాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో ప్రక్రియను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ జవాబులు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవు'' అని కోర్టుకు ఏజీ తెలిపారు. దీనిపై సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ స్పందిస్తూ మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్‌లాంటి ఘటనలు ఏమైనా చోటుచేసుకున్నాయా? పక్షపాతం చూపించారనడానికి ఏమైనా ఆధారాలున్నాయా?అని ఏజీని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయారని ఆయన తెలిపారు. ఏపీలో నిర్వహించిన గ్రూప్స్ పరీక్షల్లో తెలుగులో రాసిన అభ్యర్థులు తక్కువగా ఎంపికయ్యారని చెప్పారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో పురుషులకు వాష్‌రూమ్‌లు లేవని.. అందుకే ఆ రెండు కేంద్రాల్లో మహిళలకు మాత్రమే కేటాయించామని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగులను దృష్టిలో ఉంచుకుని వాళ్లకు సమీపంలోని కేంద్రాలు కేటాయించామన్నారు.

**ఇటీవల సింగిల్ బెంచ్ కీలక తీర్పు..**

గ్రూప్ 1 ఫలితాలపై ఇటీవల ఈనెల 9వ తేదీన హైకోర్టు సింగిల్ బెంచ్ కీలక తీర్పు ఇచ్చింది. మార్చి 10వ తేదీన ఇచ్చిన ఫలితాల ఆధారంగా ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను హైకోర్టు రద్దు చేసింది. విచారణ సందర్భంగా సంజయ్ వర్సెస్ యూపీఎస్సీ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను గుర్తు చేసింది తెలంగాణ హైకోర్టు. ఆ మార్గదర్శకాల ప్రకారం పునఃమూల్యాంకనం జరపాలని ఆదేశాలు ఇచ్చింది. లేని పక్షంలో మెయిన్స్ పరీక్షలు రద్దు చేయాల్సి వస్తుందని స్పష్టం చేసింది. మాన్యువల్‌గా రీవాల్యుయేషన్ చేసి ఫలితాల ఆధారంగా 563 పోస్టులు భర్తీ చేయాలని చెప్పింది. లేదటే 2024 అక్టోబర్ అక్టోబర్ 21 నుంచి 27 మధ్య జరిగిన మెయిన్స్ రద్దు చేసి.. పరీక్షలను తిరిగి నిర్వహించాలని పేర్కొంది. హైకోర్టు తీర్పుతో గ్రూప్ 1కు ఎంపికైన అభ్యర్థుల్లో ఆందోళన మొదలైంది. నియమకాల కోసం వెయిటింగ్ చేస్తున్న వారికి గుండెల్లో పిడుగు పడినట్టైంది. హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పును సవాలు చేస్తూ.. టీజీపీఎస్సీ తాజాగానే డివిజన్ బెంచ్‌కు వెళ్లింది.

## ఆదిలాబాద్ టౌన్‌లో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

### బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పిన మూడు వార్డుల అధ్యక్షులు

### కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక




**ఆదిలాబాద్, మహా :** ఆదిలాబాద్ పట్టణంలో బీఆర్ఎస్‌కు పెద్ద షాక్ తగిలింది. పట్టణంలోని మూడు వార్డులకు చెందిన బీఆర్ఎస్ అధ్యక్షులు కాంగ్రెస్ గూటికి చేరారు. బుధవారం కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో18 ,19 వార్డుల బీఆర్ఎస్ అధ్యక్షులు లంక కార్తీక్ ఎండి మతీన్ లతో పాటు 15వ వార్డు బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు బబిత కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితో పాటు దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, ప్రధాన కార్యదర్శి షేక్ రఫీక్,కోశాధికారి షేక్ చాంద్ పాషా,సలహాదారు మహ్మద్ షరీఫ్,వైస్ ప్రెసిడెంట్ షేక్ ఖాదీర్ తో పాటు కార్యవర్గ సభ్యులు, పట్టణంలోని రణదివేనగర్,గాంధీనగర్ కు చెందిన పలువురు కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరారు. వారందరికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు .ఈ సందర్భంగా కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. పార్టీకి ఒక రక్షణ కవచంలా తాను పనిచేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నచ్చి ఎవరు వచ్చినా పార్టీలోకి ఘన స్వాగతం పలుకుతామన్నారు. బీఆర్ఎస్ వార్డ్ ప్రెసిడెంట్ ల చేరికతో ఆయా వార్డుల్లో పార్టీ మరింత బలోపేతమవుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం,5వందలకే గ్యాస్ సిలిండర్ , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ లాంటి మంచి పథకాలు ప్రజల దరికి చేరుతూ మిగతా పార్టీలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ వైపు మొగ్గుచూపుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అంతా కలిసి పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గెమ్మ సంతోష్‌రావు, మునిగిల విఠల్, భూపెల్లి శ్రీధర్, సుధాకర్ గౌడ్, అల్చెట్టి నాగన్న, కొండ గంగాధర్, రఫీక్,దేవిదాస్,శ్రవణ్ నాయక్, చాంద్ షావ్,చిత్రు, సలీం,మహేందర్, సాహెబ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## సాయిపల్లవికి తమిళనాడు ప్రభుత్వ అవార్డ్

### అనిరుథ్, ఎస్ జె సూర్యకు కూడా

**చెన్నై, మహా:** తమిళనాడు ప్రభుత్వం తాజాగా కలైమామణి అవార్డ్స్‌ను ప్రకటించింది. సాహిత్యం, సంగీతం, నాటకం వంటి రంగాల్లో కృషి చేసిన వారిని గుర్తించి ఈ అవార్డ్‌తో గౌరవిస్తారు. 2021, 2022, 2023 సంవత్సరాలకు గాను ఈ అవార్డ్‌కు ఎంపికైన వారి జాబితాను తమిళనాడు ప్రభుత్వం విడుదల చేసింది. వచ్చే నెలలో చెన్నైలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు. రాష్ట్రంలో అత్యున్నత పౌర పురస్కారంగా 1954 నుంచి ఈ అవార్డ్స్‌ను అందిస్తున్నారు. ఈ అవార్డు అందుకోనున్న గ్రహీతలలో ప్రముఖ నటి సాయి పల్లవి, దర్శకుడునటుడు ఎస్.జె. సూర్య, దర్శకుడు లింగుసామి (2021), నటుడు విక్రమ్ ప్రభుతో పాటు మరో ముగ్గురు (2022), సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్, నటుడు మణికందన్ (2023) ఉన్నారు. 2021 2023 సంవత్సరాలకు సంబంధించి ఈ అవార్డ్ కోసం మొత్తం 90 మంది కళాకారులు ఎంపికయ్యారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విజయం మాదే

- ఎవరు అడ్డుపడినా రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే
- రాష్ట్రంలో యూరియా బ్లాక్ మార్కెట్ దందా జరుగుతోంది
- బీజేపీ స్టేట్ చీఫ్ రామచందర్‌రావు కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్, మహా:** స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి పట్టంకట్టేలా నేతలు, కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కోరారు. గ్రామగ్రామానికి వెళ్లి ప్రచారం చేయాలన్నారు. రాష్ట్ర పదాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'నేతలు, కార్యకర్తలు హైదరాబాద్‌ను వదిలి గ్రామాల్లోకి వెళ్లాలి. ఇంటింటికీ వెళ్లి ప్రధాని మోదీ తీసుకొచ్చిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలి. స్థానిక ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ స్థానాలు సాధిస్తుందనే నమ్మకముంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విజయం సాధించబోతున్నాం. ఎవరు అడ్డుపడినా.. ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే. కాషాయ జెండా ఎగరవేయడం తథ్యం. పదవులు పొందడం కాదు.. వాటిని బాధ్యతగా నిర్వహించాలి. కార్యకర్తగా 40 ఏళ్లు భాజపాలో కొనసాగినందుకు సంతోషంగా ఉంది. బీజేపీ నిర్విరామ కృషి వల్లే తెలంగాణ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందింది.

**యూరియా బ్లాక్ మార్కెట్ దందా..**

బీఆర్ఎస్ పాలనలో 10 ఏళ్లు కేసీఆర్ మాటలతో తెలంగాణ ప్రజలను నిలువునా మోసం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన డిక్లరేషన్‌లను అమలు చేసే పరిస్థితులు లేవు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించాయి. కేవలం 600 గ్రూప్1 పోస్టులను భర్తీ చేయలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం జీవో ఇచ్చి స్థానిక ఎన్నికలకు వెళ్లాలి. జీఎస్టీ తగ్గింపును దేశప్రజలు స్వాగతిస్తున్నారు. దీని వల్ల అన్ని సామాజికవర్గాలు లబ్ది పొందుతాయి. జీఎస్టీ తగ్గింపు నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతోంది.ఖరీఫ్ సీజన్ పూర్తి అయ్యే లోపు రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందుతుంది. రాష్ట్రంలో యూరియా బ్లాక్ మార్కెట్ దందా జరుగుతోంది. దీన్ని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. తెలంగాణ ప్రజలు మార్పు కోరుతున్నారు.. డబుల్ ఇంజిన్ సర్కార్ కోసం ఎదురు చూస్తున్నారు'' అని రామచందర్‌రావు అన్నారు.

## దేశంలో భారీగా మెడికల్ సీట్ల పెంపు

**ఢిల్లీ, మహా :** దేశంలో పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ వైద్య విద్య సీట్లలో భారీ పెంపునకు బుధవారం కేంద్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 5,023 ఎంబీబీఎస్ సీట్లను పెంచడానికి, ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడ్ కోసం సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ విస్తరణకు ఆమోదం తెలిపింది కేంద్ర కేబినెట్. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఫలితంగా దేశంలో వైద్య విద్య సామర్థ్యాన్ని గణనీయంగా పెంచేందుకు వీలవుతుంది. సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ 3వ దశ కింద ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడేషన్ ద్వారా 5,000 కొత్త పోస్ట్‌గ్రాడ్యుయేట్ సీట్లు, 5,023 ఎంబీబీఎస్ సీట్లు పెంచేందుకు ఆమోదం తెలిపింది. తాజా మార్పులతో దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్ సీట్లు 1,18,190కి, పీజీ సీట్లు 74,306కి చేరుకుంటాయి. దేశంలో 808 మెడికల్ కళాశాలలో 1,23,700 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నప్పటికీ, డిమాండ్‌కు తగ్గట్టు సామర్థ్యం పెంచడం అవసరమని ప్రభుత్వం గుర్తించింది.

## ఓజీకి హైకోర్ట్ షాక్

### టికెట్ ధరల పెంపు ఉత్తర్వులు రద్దు

**హైదరాబాద్, మహా:** పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తాజా సినిమా ఓజీకి తెలంగాణ హైకోర్ట్ షాక్ ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ఈ సినిమా టికెట్ ధరల పెంపునకు ఇచ్చిన అనుమతులను హైకోర్టు తాజాగా రద్దు చేసింది. ఈ మేరకు జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబర్ 25న ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి ప్రీమియర్స్ పడనున్నాయి. దీనికి సంబంధించి టికెట్లు ఇప్పటికే సోల్డ్ అయ్యాయి. ఈ క్రమంలోనే సందిగ్ధం నెలకొంది. ఓజీ సినిమా రిలీజ్ క్రమంలో టికెట్ ధరలను పెంచాలని కోరుతూ సినిమా నిర్మాతలు సంస్థ ప్రభుత్వాన్ని కోరగా, అందుకు అనుమతిస్తూ హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మెమోను సవాల్ చేస్తూ మహేశ్ యాదవ్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇవ్వడానికి హోంశాఖ స్పెషల్ సీఎస్‌కు ఎలాంటి అధికారాలు లేవని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. హైదరాబాద్ పరిధిలోని పోలీస్ కమిషనర్, జిల్లాల పరిధిలో జాయింట్ కలెక్టర్‌కు మాత్రమే మెమో జారీ చేసే అధికారం ఉందన్నారు. టికెట్లు అధిక ధరకు విక్రయించకూడదని నిబంధనలు ఉన్నాయని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. 'గేమ్ ఛేంజర్' సందర్భంగా హోంశాఖ అండర్ టేకింగ్ కూడా ఇచ్చిందన్న అంశాన్ని పిటిషనర్ తరపు న్యాయవాది వివరించారు. ఈ వాదనలను పరిగణనలో తీసుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ శ్రవణ్ కుమార్ టికెట్ ధరల పెంపునకు అనుమతిస్తూ జారీచేసిన మెమోను సస్పెండ్ చేశారు. తదుపరి విచారణ వచ్చే నెల 9వ తేదీకి వాయిదా వేశారు. కాగా ఈ సినిమాకు ప్రపంచవ్యాప్తంగా భారీ హైప్ నెలకొంది.

## బెంగళూరును ట్రాఫిక్ కష్టాలు

### విప్రో అజీమ్ ప్రేమ్‌జీకి సిద్ధరామయ్య లేఖ

**బెంగళూరు, మహా:** టెక్ హబ్ బెంగళూరును వేధిస్తున్న అతిపెద్ద సమస్యల్లో ట్రాఫిక్ రద్దీ ప్రధానమైనది. ముఖ్యంగా ఐటీ కారిడార్‌గా ఉన్న ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పై ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. ఈ తీవ్రమైన సమస్యకు పరిష్కారం కనుగొనే దిశగా కర్ణాటక ప్రభుత్వం ఒక వినూత్న ప్రతిపాదనతో ముందుకు వచ్చింది. పరిమిత సంఖ్యలో వాహనాలను తమ క్యాంపస్ మీదుగా వెళ్లేందుకు అనుమతించాలని కోరుతూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రముఖ ఐటీ సంస్థ విప్రో వ్యవస్థాపక ఛైర్మన్ అజీమ్ ప్రేమ్‌జీకి లేఖ రాశారు. బెంగళూరు నగరంలో, ప్రత్యేకించి ఔటర్ రింగ్ రోడ్‌లోని ఇబ్లూర్ జంక్షన్ వద్ద పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ రద్దీ భరించలేని విధంగా ఉంటోందని సిద్ధరామయ్య తన లేఖలో పేర్కొన్నారు. ఈ రద్దీ ప్రజల ప్రయాణ సమయాన్ని పెంచడమే కాకుండా, ఉత్పాదకతపై, జీవన నాణ్యతపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఐటీ రంగ అభివృద్ధికి, సామాజిక ప్రగతికి విప్రో అందిస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. ఈ సమస్యను అధిగమించేందుకు విప్రో సహకారం అవసరమని సీఎం కోరారు.

## బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్ల కొట్టివేత

### పిటిషనర్లపై హైకోర్టు ఆగ్రహం

- 42 శాతం రిజర్వేషన్లు చట్టవిరుద్ధమంటూ పిటిషన్లు
- పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా పిటిషన్ ఎలా దాఖలు చేస్తారని ప్రశ్న
- సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం పత్రికా వార్తలను పరిగణనలోకి తీసుకోలేమని స్పష్టీకరణ

**హైదరాబాద్, మహా:** తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. పత్రికల్లో ప్రచురితమైన కథనాల ఆధారంగా పిటిషన్ ఎలా దాఖలు చేస్తారని పిటిషనర్లపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం చట్టవిరుద్ధమని ఆరోపిస్తూ మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవపూర్ గ్రామానికి చెందిన మాధవరెడ్డి, సిద్దిపేట జిల్లా చిన్నకోడూరుకు చెందిన జలపల్లి మల్లవ్వలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285ఏ ప్రకారం రిజర్వేషన్లు కల్పించి, ఆ మేరకు ఎన్నికలు నిర్వహించేలా ఆదేశించాలని వారు కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం, పిటిషన్ వేయడానికి గల ఆధారాలేమిటని ప్రశ్నించింది. పిటిషనర్ అర్హతను కూడా ప్రశ్నించింది. కేవలం మీడియా వార్తల ఆధారంగా పిటిషన్లు వేయడం సరికాదని పేర్కొంది. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం పత్రికా వార్తలను పరిగణనలోకి తీసుకోలేమని స్పష్టం చేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పించడంతో పాటు, అదే సమయంలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్లు ఆరోపించారు. దీని ద్వారా ఎన్నికల ప్రక్రియను, స్ఫూర్తిని దెబ్బతీసేలా రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తోందని వారు వాదించారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే 50 శాతం పరిమితిని దాటుతుందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని వారు పేర్కొన్నారు. కావున, పాత విధానంలోనే ఎన్నికలు నిర్వహించేలా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు.

## స్థానికానికి.. సై

(మొదటిపేజీ తరువాయి)

రిజర్వేషన్లను ఎంపీడీవోలు గ్రామపంచాయతీలు, ఎంపీటీసీల రిజర్వేషన్లను ఆర్డీవోలు ఖరారు చేశారు. మంగళవారం కలెక్టర్లు తమ జిల్లా పరిధిలోని జడ్పీటీసీలు, ఎంపీపీ స్థానాల రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేశారు. హైదరాబాద్‌లోని పంచాయతీరాజ్ డైరెక్టరేట్ అధికారులు జడ్పీ ఛైర్‌పర్సన్ల రిజర్వేషన్లను నిర్ధారించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం వాటిని పరిగణలోకి తీసుకొని ఎస్సీ, ఎస్టీలకు, 2024 కులగణన గణాంకాల ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లను నిర్ధారించారు. రిజర్వేషన్ల అంశం దాదాపు కొలిక్కి రావడంతో.. ఈసారి దసరాకు ఊరి చర్చ అంతా లోకల్ బాడీ ఎన్నికల మీదుగానే సాగనుంది.

**2011వర్సెస్ 2024**

నిబంధనల మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కేటగిరీల్లో 50 శాతం సీట్లు మహిళలకు కేటాయించాలి. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి కేటాయించిన సీట్లను మినహాయించి, మిగిలినవాటికి ఖరారు చేయాలని అధికారులు భావించారు. కానీ ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు 2011 జనాభా లెక్కలను, బీసీలకు 2024 కులగణన గణాంకాలను పరిగణనలోకి తీసుకోవడం 2024 కులగణన గణాంకాల మేరకు 42 శాతం బీసీ రిజర్వేషన్లకు 2011 నాటి జనాభా నిష్పత్తిని పరిగణనలోకి తీసుకోవడం వల్ల మహిళలకు సీట్ల కేటాయింపులో కొంత గందరగోళం ఏర్పడినట్లు తెలిసింది. దీంతో గందరగోళం నెలకొంది. వార్డుల నుంచి జడ్పీటీసీ, ఎంపీపీల వరకు జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల ఖరారుపై తుది నివేదికను బుధవారం సమర్పించాలని పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు ఆదేశించడంతో చాలా. దీంతో ఎంపీడీవోలు, ఆర్డీవోలు, కలెక్టర్లు మంగళవారం రాత్రి వరకు జాబితాలను సరి చూశారు. 42శాతం బీసీలకు రిజర్వేషన్లపై జీవో జారీ అయిన తర్వాత ఈ ప్రతిపాదనలను అధికారికంగా వెల్లడించే అవకాశముంది.

**హస్తానికి అనుకూలంగా పల్లెలు**

గ్రామాల్లో ప్రజలు, రైతులు, వివిధవర్గాలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గుచూపుతున్నట్లు క్షేత్రస్థాయి నివేదికలు సర్కారుకు అందాయి. ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కష్టపడుతున్న తీరు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, ఫ్రీ కరెంట్, ఉచిత బస్సు, రూ.500కే సిలిండర్ వంటివి సానుకూలంగా మారాయి. గత ప్రభుత్వంలోని నేతల నుండి ఉన్నట్లు వేధింపులు లేకపోవడం, అవినీతి తగ్గడం, 50వేలకు పైగా ఉద్యోగ నియామకాలతో ప్రతీ ప్రాంతంలోనూ, గ్రామాల్లోనూ ఉద్యోగాలు సాధించిన వారు ఉండడం వెరసి సర్కారుకు సానుకూలంగా ఉంది. వ్యవసాయ అనుకూల వాతావరణం, వర్షాలు తగినంత పడడం.. ధాన్యం కొనుగోళ్ళు గత పద్దతిలోనే సాగడం, సన్నబియ్యానికి అదనంగా బోనస్ లభించడం వంటి అంశాలు కాంగ్రెస్‌కు వరంగా మారాయి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మరో మూడేళ్ళు అధికారంలో ఉండనుండడంతో అధికారపార్టీ వైపే ఎక్కువగా మొగ్గు కనబడుతున్నట్లు వివిధ సర్వే నివేదికలు సీఎంకు అందినట్లు తెలిసింది.



**రిజర్వేషన్లపై కోర్టుకు.. పిటిషనర్ కు షాక్**

బీసీ రిజర్వేషన్లకు సంబంధించి జీవో విడుదలకు ముందే .. పలువురు కోర్టుకెక్కారు. రేవంత్ సర్కార్ బీసీ రిజర్వేషన్లు అనే పులిపై స్వారీ చేస్తున్నారని, జీవో ఇవ్వకుండానే కొందరు కోర్టుకెక్కడం కాంగ్రెస్ కుట్రనే అంటూ మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మండిపడ్డారు. కాగా రిజర్వేషన్లు ఖరారు కాకముందే ఏ ప్రాతిపదికన పిటిషన్ వేశారంటూ పిటిషనర్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ హైకోర్టు ఆ పిటిషన్ కొట్టివేసింది.

## టీజీఎస్ఆర్టీసీలో ఏఐ..

- దేశంలోనే తొలిసారి తెలంగాణలో వినియోగం
- ఉద్యోగుల ఆరోగ్య పరిస్థితి, ప్రయాణికుల రద్దీ అంచనా
- త్వరలోనే ఏఐ ద్వారా ఆటోమెటిక్ షెడ్యూలింగ్‌ను సంస్థ ప్లాన్



**హైదరాబాద్, మహా:** అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తమ సేవలను మెరుగుపరుచుకునేందుకు టీజీఎస్ఆర్టీసీ మరో అడుగు వేసింది. అన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)ను వినియోగించాలని నిర్ణయించింది. తమ ఉత్పాదకత పెంపు, సిబ్బంది పనితీరు, ఆరోగ్య స్థితి పర్యవేక్షణ, ఖర్చుల తగ్గింపు, రద్దీకి అనుగుణంగా సర్వీసుల ఏర్పాటుతో పాటు సేవలను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దడమే దీని లక్ష్యం. దేశంలోనే తొలిసారిగా ఏఐ వినియోగించిన ప్రజా రవాణా సంస్థగా టీజీఎస్ఆర్టీసీ నిలిచింది. ఏఐ ప్రాజెక్టు అమలుకు హన్స ఈక్విటీ పార్టనర్స్ ఎల్ఎల్‌పీ అనే సంస్థ టీజీఎస్ఆర్టీసీకి తోడ్పాటును అందిస్తోంది. సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం, ప్రణాళికాబద్ధమైన అమలు వ్యూహాలను అందించి, అన్ని డిపోల్లో సులభంగా అమలు జరిగేలా ఆ సంస్థ సహకరిస్తోంది. ఏఐ వినియోగం కోసం ఒక స్పెషల్ టీంను యాజమాన్యం ఏర్పాటు చేసింది. సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి, అవగాహన ఉన్న అధికారులను గుర్తించి.. ఆ టీంలో ప్రాధాన్యం ఇచ్చింది. ఏఐ వాడకంపై ఆ టీమ్‌కు హన్స ఈక్విటీ పార్టనర్స్ శిక్షణ ఇస్తోంది. ఏఐ ప్రాజెక్టులో భాగంగా మొదటగా 40 వేల మంది సిబ్బంది ఆరోగ్య స్థితిని పర్యవేక్షిస్తున్నారు. గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ లో భాగంగా ఉద్యోగులకు చేసిన వైద్య పరీక్షల ఆధారంగా ఆరోగ్య పరిస్థితిన ఏఐ, మెషిన్ లెర్నింగ్ సహకారంతో అంచనా వేస్తున్నారు. మొదట పైలట్ ప్రాజెక్ట్‌గా ఆరు డిపోల్లో అమలు చేయగా మంచి ఫలితాలు వచ్చాయి. ప్రస్తుతం అన్ని డిపోల్లోనూ ఈ ప్రాజెక్టును అమలు చేసేందుకు ఆర్టీసీ సిద్ధమైంది.

**త్వరలోనే ఏఐ ఆటోమెటిక్ షెడ్యూలింగ్..**

త్వరలోనే ఏఐ ద్వారా ఆటోమెటిక్ షెడ్యూలింగ్‌ను సంస్థ ప్లాన్ చేస్తోంది. అంతేకాదు రోజు, తిథి, పండుగులు, వారాల్లో ఏఐ, మెషిన్ లెర్నింగ్ సహకారంతో ప్రయాణికుల రద్దీని అంచనా వేసి.. ఆ మేరకు బస్సులను సంస్థ ఏర్పాటు చేయనుంది. ఆధునిక రవాణా అవసరాలకు అనుగుణంగా, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు సంస్థను ఆర్థికంగా, సాంకేతికంగా బలోపేతం చేయడం కోసం 2021 నుంచే అమలు చేస్తున్న స్ట్రాటజిక్ డిప్లాయ్‌మెంట్ ప్లాన్ (ఎస్డీపీ) కీలక పాత్ర పోషిస్తున్నదని మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి ఆర్టీసీ ఉన్నతాధికారులు తీసుకెళ్లారు. ప్రతి నెలా ఎస్డీపీ సమీక్షా సమావేశాలను నిర్వహిస్తూ, స్వల్పకాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి అమలులో సంస్థ చురుకైన చర్యలు తీసుకుంటున్నదని వివరించారు. సంస్థను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా బలోపేతం చేయడం కోసమే ఏఐ ప్రాజెక్ట్‌ను అమలు చేస్తున్నామని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. ఏఐ వినియోగం వల్ల సేవల్లో మరింతవేగం, కచ్చితత్వం, స్పష్టత ఉంటుందని వివరించారు. ప్రయాణికుల అవసరాలు, ట్రాఫిక్ పరిస్థితులను బట్టి స్మార్ట్ షెడ్యూలింగ్ సాధ్యమవుతుందని చెప్పారు. ప్రజా రవాణా రంగంలో సాంకేతికతను వినియోగించి దేశంలోనే తొలి మోడల్‌గా టీజీఎస్ఆర్టీసీ నిలవడం గర్వకారణమని అన్నారు.



# కరీంనగర్ టౌన్ నుండి గులాబీ గూటికి డాక్టర్ గోగుల గౌతమీరెడ్డి

**డాక్టర్ గౌతమి రెడ్డి స్ఫూర్తితో విద్యావంతులు, యువత రాజకీయాల్లోకి రావాలి**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు.. డాక్టర్ దంపతులకు ఆహ్వానం**

**హైదరాబాద్, మహా:** కరీంనగర్‌కు చెందిన డాక్టర్ రోహిత్ రెడ్డి, గోగుల గౌతమీ రెడ్డి దంపతులు తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. యువత రాజకీయాల్లోకి వచ్చి తెలంగాణను కాంగ్రెస్, బీజేపీల నుంచి కాపాడుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. గంగుల కమలాకర్, వినోద్ కుమార్ కష్టపడి కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ తెస్తే కాంగ్రెస్ దాన్ని ఆగం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. డాక్టర్ గౌతమి రెడ్డి స్ఫూర్తితో విద్యావంతులు, యువత రాజకీయాల్లోకి వచ్చి తెలంగాణను కాంగ్రెస్, బీజేపీల నుంచి కాపాడుకోవాలని కోరారు. 'స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష' అన్న జయశంకర్ సార్ మాటలను నిజం చేయాలని సూచించారు. కేటీఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చామని, విద్యావంతులు, యువత రాజకీయాల్లోకి రావాలని గౌతమీరెడ్డి పిలుపునిచ్చారు. కేటీఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చినట్లు పేర్కొన్నారు.

# జీఎస్టీ స్లాబ్ తగ్గడంతో వ్యాపారస్తులకు ప్రజలకు మేలు

- దేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగబోతుంది
- ప్రజలతో మమేకమైన భారత ప్రధాని నరేంద్ర మోడీ
- ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**రాజేంద్రనగర్ మహా ;** మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేదలపై పన్నుల భారం పడకుండా జివిస్టి తగ్గించడంతో తగ్గింపు సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పన్ను భారం తగ్గించడంతో సామాన్యులకు లబ్ధి చేకూరిందన్నారు. నియోజకవర్గ ప్రజలకు వివరించడంలో భాగంగా పాదయాత్ర చేస్తూ పలు దుకాణాలో కిరాణా షాప్ లో జివిస్టి తగ్గించడంతో చేకూరిన ప్రయోజనాలను షాపు ఓనర్స్ కి వినియోగదారులకు అవగాహన కల్పిస్తూ వివరించారు. వ్యాపారస్తుల, వినియోగదారుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. నరేంద్ర మోడీ ధైర్యం చూసి మూ డేళ్లు జీఎస్టీ పై అధ్యయనం చేసి పేదలకు ధరలు అందుబాటులో ఉండేలా చేశారు అని పేర్కొన్నారు. ఒకప్పుడు సెల్ ఫోన్లు ఏసీలు కార్లు ఏవి కావాలన్నా ఇతర దేశాల నుంచి తెచ్చుకునే వాళ్ళం, మోడీ వచ్చిన తర్వాత మన యువశక్తి మేధా సంపత్తులను వినియోగించుకుని మేకిన్ ఇండియా మేడ్ ఇన్ ఇండియా అని నినాదానికి పరిమితం కాకుండా ఇక్కడే అన్ని వస్తువులు తయారు చేసే విధంగా మార్చారన్నారు. 11 ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు. మూడో వ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని మోడీ కలలు కంటు కష్టపడుతున్నారు. మనమందరం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, జోగి రవి, రావుల భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గోదా పాండు, వినయ్ రెడ్డి, బుచ్చి రెడ్డి, కొమురయ్య, సంతోష్ గౌడ్, యాదవ్, అడికే జనార్ధన్, తలారి చిన్నా, శ్రీకాంత్ రెడ్డి, అడికే మహేందర్, అడికే రాజు, మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉడుత లక్ష్మి, అంజమ్మ, మజర్, ప్రభుదాస్, వెంకట రమణ గుప్తా, శంకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నరసింహ రెడ్డి, గోపాల్ నాయక్, హనుమంత్ రెడ్డి, కుర్మయ్య, షకీల్ పాల్గొన్నారు.



## గంజాయి మొక్కలు స్వాధీనం

**జైనూర్ మహా :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, కెరమెరి మండలంలో గంజాయి సాగు చేస్తున్న రైతు వడై పోశెట్టి పై,కేసు నమోదు చేసినట్టు కెరమేరి ఎస్సై మధుకర్ తెలిపారు. ఇందాపూర్ గ్రామ శివారులో తన పత్తి పంటలో గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు గుర్తించామన్నారు. తనిఖీల సమయంలో నిందితుడి పత్తి పొలంలో మొత్తం 130 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. గంజాయి సాగు చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. గంజాయి సాగు లేదా అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయి సాగు తీవ్రమైన శిక్షార్హమైన నేరమని, ఎవరైనా గంజాయి సాగు చేస్తూ గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలపి సూచించారు. సమాజంలో యువత భవిష్యత్తు దృష్ట్యా గంజాయి వంటి మత్తు పదార్థాలను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై కోరారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**ఆదిలాబాద్ :** కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన దూదేకుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు కార్యవర్గ సభ్యులందరితో కలిసి సీఎం రేవంత్ రెడ్డితో పాటు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం దూదేకుల సామాజిక వర్గానికి లక్ష రూపాయల వడ్డీ లేని రుణంతో పాటు స్కూటీ ఇస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేసినట్టు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, ప్రధాన కార్యదర్శి షేక్ రఫీక్,కోశాధికారి షేక్ చాంద్ పాషా ,సలహాదారు మహ్మద్ షరీఫ్,వైస్ ప్రెసిడెంట్ షేక్ ఖాదీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గిమ్మ సంతోష్ రావు, మునిగిల విఠల్, భూపెల్లి శ్రీధర్, సుధాకర్ గౌడ్, అల్చెట్టి నాగన్న, కొండ గంగాధర్, రఫీక్,దేవిదాస్,శ్రవణ్ నాయక్ సాహెబ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇదేనా రాహుల్ చెప్పిన మొహబ్బత్ కీ దుకాణ్?

**బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఫైర్**

**హైదరాబాద్, మహా:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేస్తుంటే, కేంద్రంలోని బీజేపీ సర్కార్ సామాన్యుడి నడ్డి విరుస్తోందని బీఆర్ఎస్ నేత కేటీఆర్ మండిపడ్డారు. యూరియా కోసం రోడ్డెక్కిన రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం రేవంత్ రెడ్డి సిగ్గుమాలిన పనితనానికి నిదర్శనమన్నారు. ఇక జీఎస్టీ పేరుతో ఎనిమిదేళ్లుగా ప్రజల నుంచి రూ. 15 లక్షల కోట్లు దోచుకున్న ప్రధాని మోడీ, ఇప్పుడు బీహార్ ఎన్నికల కోసం స్లాబులు తగ్గించి పండుగ చేసుకోవాలనడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సమక్షంలో తెలంగాణ భవన్‌లో కరీంనగర్‌కు చెందిన డాక్టర్ దంపతులు రోహిత్ రెడ్డి గౌతమి రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పని కూడా చేయలేదని కేటీఆర్ విమర్శించారు. "రైతు డిక్లరేషన్‌లో చెప్పిన ఏ ఒక్క హామీని అమలు చేయని రేవంత్ రెడ్డిది సిగ్గుమాలిన ప్రభుత్వం. యూరియా కోసం రైతులు రోడ్డెక్కితే పోలీసులతో పొట్టు పొట్టు కొట్టిస్తున్నారు. సూర్యాపేటలో యూరియా ఆందోళనలో పాల్గొన్న గిరిజన యువకుడిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. ఈ దాష్టికాన్ని మేము వదిలిపెట్టం. ఎస్సీ, ఎస్టీ, మానవ హక్కుల కమిషన్ల దృష్టికి తీసుకెళ్తాం. రైతులను కొట్టడమేనా రాహుల్ గాంధీ చెప్పిన 'మొహబ్బత్ కీ దుకాణ్'? పాత రోజులు తెస్తానన్న రేవంత్ రెడ్డి అన్నంత పని చేసి, రైతుల కళ్లల్లో కన్నీళ్లు తెప్పిస్తున్నాడు. ఈ దుస్థితి తెలంగాణకు ఎందుకు వచ్చిందో ప్రజలు ఆలోచించాలి" అని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం హామీలివ్వడం, వాటిని గాలికొదలడం తప్ప చేసిందేమీ లేదని కేటీఆర్ విమర్శించారు. "జీఎస్టీలోని అడ్డగోలు స్లాబులతో 8 ఏళ్లలో రూ. 15 లక్షల కోట్లు దోచుకున్నారు. ఇప్పుడు బీహార్ ఎన్నికల కోసం స్లాబులు తగ్గించి, ప్రజలను పండుగ చేసుకోమనడం మోసం కాదా? దోచుకున్న ఆ డబ్బంతా తిరిగి ప్రజలకు చెల్లించాలి. నల్లధనం తెచ్చి రూ.15 లక్షలు ఇస్తానన్న హామీ ఏమైంది? 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు, పేదలందరికీ ఇళ్లు, బుల్లెట్ రైళ్లు వంటి హామీలను నిలబెట్టుకోలేకపోయారు.

# బల్దియాలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**పాల్గొన్న మంత్రి కొండా సురేఖ, మేయర్**



**వరంగల్ మహా;** గ్రేటర్ వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు బుధవారం సాయంత్రం జిడబ్ల్యుఎంసి ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయి, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, మహిళా కార్పొరేటర్లు, ఉద్యోగులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని తంగేడు పూలు, గునుగు పూలు, బంతిపూలు, చామంతులతో భారీ బతుకమ్మలను అందంగా పేర్చి మహిళలందరూ ఒక చోట కూడి చప్పట్లు నృత్యాలు చేస్తూ ఆడి పాడి సందడి చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక విశిష్టతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మన వరంగల్ పట్టణంలో చారిత్రక వెయ్యి స్తంభాల గుడి నుండి ప్రారంభించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఆడబిడ్డల ఆత్మగౌరవ అడ్డ.. ఓరుగల్లు గడ్డ మీద రాష్ట్ర స్థాయి బతుకమ్మను ప్రారంభించడం మనందరికీ గర్వకారణమని అన్నారు. బతుకమ్మ అనేది కేవలం పూల పండుగ కాదని-ఇది ఆడబిడ్డల ఆశయాల పండుగ, ప్రకృతిని పూజించే పండుగ, భూదేవికి సమర్పించే నైవేద్యమని,ఇది తల్లి, చెల్లి, అమ్మాయిల ప్రతి మదిలో మెదలే గౌరవానికి నిలువెత్తు గుర్తని మంత్రి అన్నారు. బతుకు చైతన్యం బతుకమ్మ ఆరాధనం" అన్నట్లుగా, ఇది తెలంగాణ ఆడబిడ్డల గొంతులో ఊసెత్తే ఉయ్యాల పాట అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలో, ఈ పండుగను పల్లె నుంచి నగరం దాకా ఒకే ఉత్సాహంతో జరపాలని, మన రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 21 నుంచి సెప్టెంబర్ 30 వరకు వేడుకలను మరోసారి లోకానికి చాటి చెప్పే విధంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

## మహిళా కార్పొరేటర్ పై బల్దియా కార్మికుల ఫిర్యాదు

**వరంగల్ మహా;** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఓ మహిళా కార్పొరేటర్ పై తీవ్ర ఆరోపణలు వెలువడ్డాయి. బుధవారం బల్దియా లోని పారిశుద్ధ్య సిబ్బంది ఆమె పై అధికారికంగా బల్దియా అధికారికి ఫిర్యాదు చేయడంతో ఈ విషయం బయటపడింది. ఈ సందర్భంగా కార్పొరేటర్‌పై సిబ్బంది ఆరోపణలు ఇలా ఉన్నాయి. బల్దియాలో పనిచేస్తున్న మహిళా సిబ్బంది పై సదరు మహిళా కార్పొరేటర్ ఒత్తిడి తెచ్చి, సుమారు రెండు సంవత్సరాలుగా ఉదయం ఇంటి పనులు, ఇంటి చాకిరీ చేయిస్తున్నారని వారు ఆరోపించారు. సిబ్బందితో కార్పొరేటర్ ఇంట్లో బోళ్లు తోమించడం, ఇల్లు ఊడ్చించడం, గడ్డి తీయించడం వంటివి పనిమనిషిలా చేయిస్తున్నారని విసిగి వేసారిన వారు ఫిర్యాదు చేసారని తెలుస్తోంది. ఇకపై కార్పొరేటర్ ఇంట్లో పనులకు వెళ్ళబోమని వారు ఖరాఖండిగా తెలిపినట్లు సమాచారం. ఈ ఫిర్యాదుతో బల్దియా అధికారులు అప్రమత్తమయ్యారు. సంబంధిత విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు నివేదించినట్లు సమాచారం. ఇలాంటి ఘటనలు పలువురు కార్పొరేటర్ల ఇండ్లలో కూడా జరుగుతున్నాయని వాటి పూర్తి వివరాలు మరో కథనంలో మీ ముందుకు.

# కాలనీల అభివృద్ధికై చర్యలు చేపడతాం..

**మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్**



**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ పట్టణంలోని ముస్లిం మైనారిటీ కాలనీలలో అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేస్తున్నారని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ కలెక్టర్ దృష్టికి లేఖ రాయడంతో అధికారులు స్పందించారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వర్ మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు తో కలిసి బీఫ్ మార్కెట్ ను సందర్శించారు. బౌండరీ వాల్, దుకాణాల మరమ్మతులు, శుభ్రత, ఇతర సౌకర్యాలపై సమగ్ర సమాచారం సేకరించారు. ఒక నివేదిక రూపొందించి కలెక్టర్‌కు పంపిస్తామని మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వర్ అన్నారు. అనుమతి వచ్చిన వెంటనే వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ షౌకత్ అలీ, నవాబ్, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



**బెల్లంపల్లి, మహా:** బెల్లంపల్లి నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను బుధవారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆట ఆడి సంబరాలు నిర్వహించగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆంజయ్య,హైకోర్టు న్యాయవాది కాంపెల్లి ఉదయ్ కాంత్, ఎన్ ఎస్ యు ఐ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఆదర్శ్ వర్ధన్ రాజు,ఎన్ ఎస్ యు ఐ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి యునూస్ ,యూత్ కాంగ్రెస్ బెల్లంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏల్పుల రోహిత్,ఎన్ ఎస్ యు ఐ బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు ముద్దం శివప్రసాద్,నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చిలుముల సాయి కుమార్, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఆజీబాబా,బెల్లంపల్లి మండల అధ్యక్షుడు రాజలింగు,తాండూర్ మండల అధ్యక్షుడు రవి కుమార్,తాండూర్ మండల ప్రధాన కార్యదర్శి కోయిల్పటేల్,కన్నెపల్లి మండల అధ్యక్షుడు ప్రణయ్ గారు మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం



**వరంగల్ మహా;** కొండా దంపతుల ఆశీస్సులతో స్వయం శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం పాలకవర్గం నూతన చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఈవో కిషన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం చైర్మన్ గా బంగారు శ్రీనివాస్ ధర్మకర్తలుగా 37వ డివిజన్ ఓబీసీ సెల్ అధ్యక్షులు సిరబోయిన గిరి నలివేల శివకుమార్ కలకోట్ల శ్రీలత కుమార్ తో ఆలయ ఈవో కిషన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సినియర్ కాంగ్రెస్ నాయకులు టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ ఆలయ అర్చకులు చెంబులింగేశం వరంగల్ ఈస్ట్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంటెస్టెడ్ కార్పొరేటర్ బెడద వీరన్న 37వ డివిజన్ అధ్యక్షుడు బోయిని దూడయ్య యాదవ్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నిబంధనలు పాటించని మేధా మొంటెస్సోరి స్కూల్

**దసరా సెలవు రోజుల్లోనూ తరగతుల నిర్వహణ**

**పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి**

**ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కమిటీ**

**రంగారెడ్డి జిల్లా మహా:** బుధవారం మొయినాబాద్ మండల కేంద్రంలోని మేధా మొంటెస్సోరి పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ రెండవ తేదీన దసరా పండుగ సందర్భంగా, ఈనెల 21 తారీకు నుండి సెలవులు ప్రకటించడం జరిగింది. రంగారెడ్డి జిల్లా, మొయినాబాద్ మండల కేంద్రంలోని మేధా మొంటెస్సోరి పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను బేకాతర చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. దసరా సెలవుల రోజులలో తరగతులు నిర్వహించడంతో విద్యార్థులు మనోవేదనకుగురై మానసికంగా ఆందోళన చెందుతున్నారని, సెలవు రోజులలో విద్యార్థులు సరదాగా గడపాలని, మానసికంగా దృఢంగా ఉండాలని ప్రభుత్వం సెలవులు ప్రకటిస్తే, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు సెలవు రోజులలో విద్యార్థులను పాఠశాలకు రమ్మనడం, విద్యార్థుల పట్ల కక్ష సాధింపుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మేధా మాంటిస్సోరి పాఠశాలపై, రంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంటనే చర్యలు తీసుకోవాలలి ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్ తెలిపారు.

# టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలి

**జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపు**

**నియోజకవర్గ అధ్యక్షులు గోపాల్**



**రాజేంద్రనగర్ మహా ;** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా మూడవ మహాసభ ఈనెల 26వ తేదీన కందుకూరులోని శుభం గార్డెన్ లో జరుగుతాయిని రాజేంద్రనగర్ డివిజన్ కార్యదర్శి, అధ్యక్షులు అలమనేటి గోపాల్ తెలిపారు. ఈ మహాసభకు జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. యూనియన్ జిల్లా మహాసభ విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం శంషాబాద్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఫెడరేషన్ మహాసభలు అత్యంత ఘనంగా నిర్వహించబోతున్నామన్నారు. మహాసభలో జర్నలిస్టుల సమస్యలు, ప్రభుత్వం కల్పించాల్సిన సౌకర్యాలు, ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమా , అక్రిడిటేషన్ కార్డులు తదితర అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. దీంతోపాటు రంగారెడ్డి జిల్లా టీ డబ్ల్యూ జే ఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక జరుగుతుందన్నారు. సంఘ సభ్యులు, జర్నలిస్టులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజన్ మాజీ అధ్యక్షులు కలాల్ సుదర్శన్ గౌడ్, మొతుకు శ్రీనివాస్, సలహాదారు కోళ్ల యాదయ్య, పి. మాధవ చారి, పి విక్రమ్ కుమార్, పి. యాదగిరి, ఆర్. జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, రవీందర్, ప్రవీణ్ , సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.







ANN తెలుగు
మహా పత్రిక
గురువారం | హైదరాబాద్ | 25-09-2025


# మహా-టెక్

(మహా ప్రత్యేకం)

టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతోంది. ఆశ్చర్యపరిచే టెక్నాలజీ.. ఉద్వేగపరిచే ఆఫర్లు కళ్ళముందుకు వచ్చేస్తున్నాయి. ఆశ.. అవసరం ఉన్న వారు, టెక్నాలజీని ఆఫర్స్ తో అందిపుచ్చుకోవాలనుకుంటున్నావరు ఓ.. టెక్కేయండి. స్మార్ట్ ఐ-గ్లాసెస్.. ఫీచర్లు తెలిస్తే వావ్ అంటారు పాపులర్ స్మార్ట్‌వాచ్ బ్రాండ్ ఫైర్-బోల్ట్ ఇప్పుడు ఇండియా స్మార్ట్ ఐవేర్ మార్కెట్‌లోకి అఫీషియల్‌గా ఎంట్రీ ఇచ్చింది. 'ఫైర్‌లెన్స్ స్మార్ట్ ఐవేర్ కలెక్షన్ పేరుతో సరికొత్త ఐ గ్లాసెస్‌ను లాంచ్ చేసింది. స్టైల్, టెక్నాలజీ రెండింటినీ మిక్స్ చేసి అందిస్తున్న ఈ గ్లాసెస్‌ను సాధారణ ప్రజలకు కూడా అందుబాటు ధరలో తీసుకురావడం విశేషం. ఈ కలెక్షన్‌లో ప్రధానంగా రెండు మోడల్స్ ఉన్నాయి. ఒకటి, ఫోన్ టచ్ చేయకుండానే కాల్స్ మాట్లాడటానికి, మరొకటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హెల్ప్‌తో రియల్ టైమ్ ట్రాన్స్‌లేషన్ వంటి పనులు చేయడానికి పనికొస్తాయి.

## ఫైర్‌లెన్స్ ఆడియో ధర, ఫీచర్లు

ఎంట్రీలెవల్ మోడల్. మ్యూజిక్ వినడం, కాల్స్ మాట్లాడటం వంటి వాటిపై ఎక్కువ ఫోకస్ పెట్టింది. దీని ధర రూ.3,499 నుంచి మొదలవుతుంది. ఫైర్‌బోల్ట్ అఫీషియల్ వెబ్‌సైట్, ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉంది. ఇందులో డైరెక్షనల్ స్పీకర్లు, నాయిస్‌రిడ్యూసింగ్ మైక్రోఫోన్ ఉన్నాయి. వీటితో ఫోన్‌ను ముట్టుకోకుండానే కాల్స్ మాట్లాడవచ్చు, మ్యూజిక్ వినవచ్చు. సిరి, గూగుల్ అసిస్టెంట్, అలెక్సా వంటి వాయిస్ అసిస్టెంట్స్‌ను కూడా యాక్సెస్ చేయవచ్చు.ఐ గ్లాసెస్ ఫ్రేమ్‌పై ఉండే స్మార్ట్ టచ్ కంట్రోల్స్‌తో కాల్స్, మ్యూజిక్, వాయిస్ కమాండ్స్‌ను ఈజీగా మేనేజ్ చేయవచ్చు. కేవలం 15 నిమిషాల ఛార్జింగ్‌తో నాలుగు గంటల వరకు పనిచేస్తుంది. ఫుల్ ఛార్జ్ చేస్తే ఆరు గంటల ప్లేబ్యాక్, 72 గంటల స్టాండ్‌బై టైమ్ ఇస్తుంది.

## రూ.49,999కే పాపులర్ ఎలక్ట్రిక్ స్కూటర్

పండుగ సీజన్ ముందు దేశీయ ఎలక్ట్రిక్ వాహన తయారీదారు ఓలా ఎలక్ట్రిక్ తన కస్టమర్ల కోసం భారీ ఆఫర్ ప్రకటించింది. “ఓలా సెలబ్రేట్స్ ఇండియా” పేరుతో ప్రత్యేక ప్రచారం ప్రారంభించిన కంపెనీ, ఇందులో భాగంగా “ఓలా మహోత్సవం” పేరుతో తొమ్మిది రోజులపాటు పరిమిత కాలం మాత్రమే అందుబాటులో ఉండే అద్భుత రాయితీలు ప్రకటించింది. సెప్టెంబర్ 23, 2025 నుంచి మొదలైన ఈ ప్రత్యేక ఆఫర్‌లో ఓలా అత్యంత ప్రజాదరణ పొందిన ఎస్ 1 స్కూటర్లు, రోడ్‌స్టర్ ఎక్స్ మోటార్‌సైకిళ్లపై ఇప్పటివరకు ఎప్పుడూ లేని తగ్గింపు ధరలను అందిస్తోంది. ఓలా ఎలక్ట్రిక్ ప్రకటించిన ప్రకారం, ఈ ఆఫర్‌లో వాహనాలను పరిమిత సంఖ్యలోనే విక్రయిస్తారు. ప్రతిరోజూ నిర్ణయించే ప్రత్యేక ముహూర్త్ సమయంలోనే ఈ తగ్గింపు ధరలు అమల్లో ఉంటాయి. కంపెనీ తన అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా ప్రతిరోజూ ముహూర్త్ సమయాన్ని ప్రకటిస్తుంది.

### తొమ్మిది రోజులపాటు కొనుగోలు దారులకు ఈ క్రింది ధరలు వర్తిస్తాయి:

ఓలా ఎస్ 1 ఎక్స్ (2కివా బ్యాటరీ) –
**₹49,999**

ఓలా రోడ్ స్టర్ ఎక్స్ (2.5కివా మోటార్) –
**₹49,999**

ఓలా ఎస్ 1 ప్రో + (5.2కివాహ బ్యాటరీ) –
**₹99,999**

ఓలా రోడ్ స్టర్ ఎక్స్ + (9.1కివాహ బ్యాటరీ) –
**₹99,999**



## మహిళలకు బంపర్ ఆఫర్.. 440కే కుట్టుమిషన్

అమెజాన్ గ్రేట్ ఇండియా సేల్ లో ఆఫర్ల సందడి నడుస్తోంది. ఈ సేల్‌లో స్మార్ట్‌ఫోన్లు, టీవీలు, ఏసీలు, ఫ్రిడ్జ్‌లు.. ఇలా ఇవి మాత్రమే కాకుండా ఎలక్ట్రిక్ వస్తువులను సైతం ఫుల్ గా కొనేస్తున్నారు. ఈ సేల్‌లో చాలా మంది ఎలక్ట్రిక్ స్టిచ్చింగ్ మెషీన్‌లను అతి తక్కువ ధరకే సొంతం చేసుకుంటున్నారు. ఎక్కువగా మహిళలే వీటిని కొనేస్తున్నారు. తక్కువ ధర కలిగిన ఈ ఎలక్ట్రిక్ కుట్టు మెషీన్లు ఇప్పుడు అత్యంత వేగంగా అమ్ముడుపోతున్నాయి. అమెజాన్‌లో చిల్లాక్స్ ప్లస్ కుట్టుమిషన్ కూడా తక్కువ ధరలో లభిస్తోంది. దీనిని ఇంట్లో ఉండే మహిళలు చాలా ఈజీగా ఉపయోగించుకోవచ్చు. ఇది ఒక ఎలక్ట్రిక్ కుట్టు మెషీన్. దీనితో చిన్న పిల్లల బట్టలు కుట్టుకోవచ్చు. చిరిగిన బట్టలను స్టిచ్ చేయొచ్చు. అలాగే మరిన్ని చిన్న చిన్న రిపేర్స్ చేసుకోవచ్చు. దీని అసలు ధర రూ.2,499 ఉండగా.. ఇప్పుడు 55 శాతం భారీ తగ్గింపుతో కేవలం రూ.1,115లకే సొంతం చేసుకోవచ్చు. దీనిపై బ్యాంక్ ఆఫర్లు ఉన్నాయి. అమెజాన్‌లో అత్యంత తక్కువ ధరలో ఉన్న కుట్టుమెషీన్ మినీ హ్యాండ్ కుట్టుమిషన్. ఈ మెషీన్‌తో చాలా ఈజీగా చిరిగిన బట్టలను కుట్టుకోవచ్చు. కాళ్లతో తొక్కనవసరం లేకుండా కేవలం చేయితో మాత్రమే దీనిని యూజ్ చేసి స్టిచ్ చేసుకోవచ్చు. దీని అసలు ధర రూ.899 ఉండగా ఇప్పుడు కేవలం రూ.440లకే సొంతం చేసుకోవచ్చు.

## వాట్సాప్‌కు పోటీగా ఎక్స్ చాట్

ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్ కు పోటీగా ఎక్స్ యాప్ ఇప్పుడు ఎక్స్ చాట్ ను తీసుకొచ్చే ప్లాన్ షురూ చేశాడు ఎలన్ మస్క్. ఈ ఎక్స్ చాట్ తన వినియోగదారులకు అంతరాయం లేని, సురక్షితమైన మెసేజింగ్ అనుభవాన్ని అందిస్తామని మస్క్ ఛాలెంజ్ చేస్తున్నాడు. వాట్సప్‌కు పోటీగా వచ్చిన ఈ ఎక్స్ చాట్ యాప్‌లో స్పెషల్ ఫీచర్లు చూస్తే.. ఎలాన్ మస్క్‌కు చెందిన ఎక్స్ యాప్‌లో కొత్తగా ఎక్స్ చాట్ పేరుతో చాట్ ఇంటర్ ఫేస్‌ను ప్రవేశపెట్టారు. ఈ ఎక్స్ చాట్ అనేది ఇన్ యాప్ డైరెక్ట్ మెసేజింగ్ ఫీచర్. ఇది వాట్సాప్ , ఇన్‌స్టాగ్రామ్ , టెలిగ్రామ్ మాదిరిగానే నిరంతరాయంగా చాట్ చేసుకునే వీలు కల్పిస్తుంది. ఈ ఎక్స్ చాట్‌లో ఎండ్‌టుఎండ్ ఎన్‌క్రిప్షన్, డిసప్పియరింగ్ మెసేజెస్, ఆడియో/ వీడియో కాల్స్ వంటి లేటెస్ట్ ఫీచర్లను హైలైట్ చేస్తూ ఎలాన్ మస్క్ ఎక్స్ వేదికగా వివరాలు ప్రకటించారు. ఎక్స్ చాట్ ప్రస్తుతం బీటా టెస్టింగ్‌లో ఉంది. ఇది త్వరలో ఎక్స్ యొక్క పెయిడ్ చందాదారులకు అందుబాటులోకి రానుంది.

## ఇండియాలో గూగుల్ స్టోర్ లాంచ్

టెక్ దిగ్గజం గూగుల్ భారతీయులకు శుభవార్త చెప్పింది. తమ ఉత్పత్తులను ఇండియాలో నేరుగా అమ్మేందుకు సమాయత్తమైంది. గూగుల్ పిక్సల్ ఫోన్లను లేదా గూగుల్ కంపెనీకి చెందిన ప్రొడక్ట్స్‌ను వినియోగదారులకు చేరువ చేసేలా ప్రణాళిక రూపొందించింది. ఈక్రమంలో గూగుల్ తాజాగా భారత్‌లో తన స్టోర్‌ను అధికారికంగా లాంచ్ చేసింది. ఇప్పటి వరకు ఈకామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్, టాటా గ్రూప్ క్రోమా, రిలయన్స్ డిజిటల్ ద్వారా గూగుల్ విక్రయాలు కొనసాగించింది. ఇకపై నేరుగా గూగుల్ ఇండియా స్టోర్ నుంచే కోరుకున్న గ్యాడ్జెట్లను కస్టమర్లకు అందించనుంది. ఈ క్రమంలో గూగుల్ వెబ్‌సైట్ యూజర్లకు అందుబాటులోకి వచ్చింది. ఈ వెబ్‌సైట్ ద్వారా పిక్సెల్ స్మార్ట్‌ఫోన్లు , వాచ్‌లు , బడ్స్ వంటి నేరుగా కస్టమర్లు కొనుగోలు చేయొచ్చు. దీంతో మంచి మంచి ఆఫర్లతో పాటు మంచి క్వాలిటీ ప్రొడక్ట్స్ సొంతం చేసుకోవచ్చని గూగుల్ స్పష్టం చేసింది.



# యూరియా అక్రమ రవాణాను అరికట్టాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




**భూపాలపల్లి, మహా :** భూపాలపల్లి జిల్లాలో యూరియా అక్రమ రవాణాపై పటిష్ట నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో యూరియా సరఫరా, క్రాప్ బుకింగ్, ఉద్యాన పంటలు సాగు తదితర అంశాలపై వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా సరఫరాపై టాస్క్ ఫోర్స్ టీములు పటిష్టమైన నిఘా పెంచాలని సూచించారు. మండలాల వారిగా యూరియా ఎక్కువగా విక్రయాలు జరుగుతున్న మండలాల నివేదిక అందించాలని ఆదేశించారు. పి.ఏ.సి.ఎస్ కేంద్రాల వద్ద రైతులకు సరిపడేంత యూరియా నిల్వలు ఉంచాలని స్పష్టం చేశారు. యూరియా అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో టాస్క్ ఫోర్స్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని టాస్క్ ఫోర్స్ టీంలు ఆకస్మికంగా రిటైల్ షాపుల లో తనికీలు చేపట్టాలని, ప్రైవేటు డీలర్లు కొన్ని చోట్ల బ్లాక్ చేసే అవకాశం ఉందని పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలని, అలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. యూరియా కు కొరత లేదని, రాబోయే 15 రోజులు చాలా కీలకమని పర్యవేక్షణ పెంచాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన పంటలు క్రాప్ బుకింగ్ వేగవంతం చేయాలని ఆదేశించారు. భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలంలోని కొన్ని గ్రామాలలో గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారికి భూసేకరణ చేపట్టిన భూమిలో పంటలు సాగు చేపట్టకుండా చూడాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు. సాగులో ఉన్న పంటలు త్వరితగతిన పూర్తి చేసేందుకు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. యూరియా నిల్వలు, విక్రయాలపై నివేదికలు ఏ రోజుకారోజు అందచేయాలని ఆదేశించారు. రైతు బీమా క్లెయిమ్స్ లో జాప్యం జరుగకుండా సత్వరమే విచారణ చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో అవసరమైన యూరియా కొరకు నివేదికలు అందజేయాలని ఆయన స్పష్టం చేశారు. అదనపు సేల్స్ పాయింట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఉద్యానవన అధికారి సునీల్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడిఏలు, హార్టికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో మంచిర్యాలలో చెడ్డి గ్యాంగ్ దొంగలు

## పోలీస్ పెట్రోలింగ్ వాహనం రావడంతో 6 గురు దొంగలు పరార్

## భయం గుప్పెట్లో మంచిర్యాల జిల్లా వాసులు




**మంచిర్యాల, మహా :** వామ్మో మంచిర్యాలకు చెడ్డి గ్యాంగ్ దొంగలు వచ్చారు ప్రజలారా జరా జాగ్రత్త. ఆంధ్రప్రదేశ్, కర్నూలు, విశాఖపట్నం, తిరుపతి, హైదరాబాద్ లాంటి పట్టణాల్లో ఈ దొంగలు హల్ చల్ చేసేవారు. వీరు స్కెచ్ వేసారే అంటే అంతే సంగతులట. దుస్తులు లేకుండా కేవలం చెడ్డీ వేసుకొని ముఖానికి మాస్కులు ధరించి దొంగతనాలకు పాల్పడడం వీరి నైజం. దొంగతనానికి ముందుగానే పలు వాడలలో సంచరించి కొన్ని గృహాలను ఎంచుకోవడం వీరి ఆనవాయితి. దొంగతనం చేసే పరిసర గృహాల దగ్గర కనబడ్డ బండ రాళ్లు, కర్రలు, పైపులు ఇతర త్రులతో ఇంట్లోకి చోరబడి గృహస్తులలో ఆడ, మగ అని చూడకుండా విచక్షణారహితంగా వారిపై దాడులు చేసి అందిన కాడికి దోచుకోవడం వీరికి పరిపాటే. దొంగతనానికి పాల్పడే క్రమంలో చెడ్డి గ్యాంగ్ దొంగలు మద్యం, గంజాయి మత్తులో మునిగి తేలుతుంటారని సమాచారం. అయితే ఈ దొంగలు మంగళవారం అర్ధరాత్రి మంచిర్యాల జిల్లా కేంద్రం నస్పూర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంతంలో సంచరించడం పట్టణవాసులను భయంతులను గురిచేస్తుంది. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజామున రెండు గృహాలలో దొంగతనం జరిగినట్లు వార్తా కథనాలు వినిపిస్తున్నాయి. ఈ సమాచారాన్ని అందుకున్న నస్పూర్ స్థానిక పోలీసులు గోదారివాడకు వెళ్లగా ఆరుగురు దొంగల సంచారాన్ని గుర్తించినట్లు పలు సీసీ కెమెరాల్లో వెల్లడవుతుంది. ఆ దొంగలను పట్టుకునేందుకు పోలీసులకు వెళ్లగా త్రుటిలో చెడ్డి దొంగలు పోలీసుల కళ్ళు కప్పి పరారయ్యారు. చెడ్డి దొంగల సంచారం గురించి పోలీసు ఉన్నతాధికారులకు నస్పూర్ పోలీసులు సమాచారం అందించగా మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ పర్యవేక్షణలో ఒక బృందాన్ని రంగంలోకి దింపినట్లు వెల్లడవుతుంది. రాత్రి, పగలు వేళల్లో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి పరిసర ప్రాంతాలలో సంచరిస్తే అట్టి సమాచారాన్ని పోలీసులకు తెలిపాలని స్థానిక పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. దసరా, దీపావళి పండగల వేళ ప్రజలు బ్యాంకులలో నిలువ ఉంచిన బంగారం, డబ్బులను తీసుకురావడం మామూలు విషయమే. ఈ డబ్బులతో కొత్త దుస్తులు కొనుగోలు చేసి, సద్దుల బతుకమ్మ, విజయదశమి పండుగ సందర్భంగా మహిళలు బంగారు ఆభరణాలు ధరిస్తారని ముందుగానే గ్రహించిన చెడ్డి గ్యాంగ్ దొంగలు పండగకు ముందుగానే పథకం రచించినట్లు తెలుస్తోంది. బుధవారం చెడ్డి దొంగల వీర విహారం గురించి సోషల్ మీడియాలో పోస్టులు స్టిక్కర్లు కొట్టాయి. దీనితో పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు విస్తృత ప్రచారం చేస్తున్నారు.

# ఇద్దరు ఇన్స్ స్పెక్టర్ల బదిలీ

**హన్మకొండ మహా;** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు ఇన్స్ స్పెక్టర్లను బదిలీ చేస్తూ బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ విధులు నిర్వహిస్తున్న ఏ.ప్రవీణ్ ను వి ఆర్ కు బదిలీ చేయగా, ప్రస్తుతం సి సి ఆర్ బి లో విధులు నిర్వహిస్తున్న కె. శ్రీధర్ రావు ను ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా బదిలీ అయ్యారు.




# స్కానింగ్ సెంటర్లు నిబంధనలు పాటించాలి

**భూపాలపల్లి, మహా :** ఆస్పత్రులలో నిర్వహించే స్కానింగ్ సెంటర్లు కచ్చితంగా నిబంధనలు పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలో జిల్లా మెడికల్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న స్కానింగ్ సెంటర్ లతో పాటు ఇప్పటికే ఉన్న స్కానింగ్ సెంటర్లకు అనుమతి గురించి అడ్వైజర్ కమిటీ ముందు ఉంచామన్నారు. ఆరోగ్యశాఖ ఆదేశానుసారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించడం జరిగినది అని తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జ్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగరాజు మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్ష చేయడం చట్టరీత్యా నేరం వీరికి కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు. సెక్స్ రేషియో తక్కువగా ఉన్నటువంటి మండలాలు ఒడితల, రేగొండ, కాటారం, చెల్పూర్, మహా ముత్తారం ఆజాంనగర్ నందు విడుతల వారీగా ఆశాలకు, ఏఎన్ఎం లకు సమావేశం నిర్వహించి డాక్యుమెంట్ ఫిల్మ్ ద్వారా మోటివేట్ చేసే విధంగా ప్లాన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ కవిత గైనకాలజిస్ట్, డాక్టర్ అనీషా గైనకాలజిస్ డాక్టర్ సుధాకర్ పీడియాట్రిషన్, ప్రసాద్ సోషల్ వర్కర్, శ్రీదేవి డెమో, శౌరిల్లమ్మ డిపిహెచ్ఎన్ఓ మొదలగు వారు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి, మహా :** భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో దసరా ఉత్సవాలకు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేయాలని, ఈ ఉత్సవాలకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సింగరేణి, మునిసిపల్, పోలీసు అధికారులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. బుధవారం వివిధ శాఖల అధికారులతో కలిసి క్రిష్ణకాలనీ అంబేద్కర్ స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. దసరా ఉత్సవాల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యుత్, నీటి సరఫరా, పారిశుద్ధ్యం, భద్రత, ఆరోగ్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ సరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. అంబేద్కర్ స్టేడియంలో గతేడాది జరిగిన దసరా ఉత్సవాల్లో కొంతమంది అల్లరి మూకలు గొడవ చేశారని, ఈసారి అలాంటి గొడవలు జరగకుండా పోలీసు అధికారులు తగిన భద్రత ఏర్పాటు చేసుకోవాలని పోలీసులకి సూచించారు. ఉత్సవాలు ప్రజాస్వామ్య పండుగలా అందరికీ ఆనందాన్ని పంచేలా విజయవంతంగా నిర్వహించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ లలో నివసించని వారి పట్టా రద్దు చేస్తాం

**మందమర్రి తాసిల్దార్ సతీష్ కుమార్ హెచ్చరిక**

**మందమర్రి, మహా :** మందమర్రి మున్సిపాలిటీ మూడవ జోన్, దొరల బంగ్లాల ఏరియాలో పేదలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన డబుల్ బెడ్ రూమ్ లలో నివసించని వారి పట్టా రద్దు చేస్తామని స్థానిక తాసిల్దార్ సతీష్ కుమార్ హెచ్చరించారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాసిల్దార్ మాట్లాడుతూ మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన 560 రెండు పడకల గదులలో గత మూడు నెలల క్రితం 243 మంది అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసి, పట్టా ధ్రువీకరణ పత్రం అందజేసినట్లు తెలిపారు. అయితే ఈ గృహాలలో లబ్ధిదారులు నివాసం ఉండటం లేదని వచ్చిన ఫిర్యాదులు మేరకు ఈ చర్యలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. లబ్ధిదారులు వారం రోజులలో వారికి కేటాయించిన ప్లాట్లలో నివాసం ఉండని వారిని గుర్తించి వారికి జారీ చేసిన పట్టా ధ్రువీకరణ పత్రాలను ప్రభుత్వము ఇచ్చిన సూచనల మేరకు రద్దు చేస్తామని వెల్లడించారు. ఇలా రద్దు చేసిన వారి గృహాలను గతంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులలో అర్హులైన వారిని గుర్తించి రెండు పడకల గదులను కేటాయిస్తామని తాసిల్దార్ వివరించారు.

# వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, మహా :** మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేటలో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు నాణ్యత కలిగిన వైద్య సేవలు అందించాలంటే నిర్మాణ పనులలో వేగవంతం పెంచాలని చెప్పారు. 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణ పనులను చేపట్టినట్లు వివరించారు. ఈ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. అనంతరం హాజీపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి సందర్శించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారి 63 నిర్మాణంలో భాగంగా భూసేకరణ కార్యక్రమానికి సంబంధించి అవార్డుల జారీ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని కోరారు. వివిధ రకాల ధ్రువపత్రాల కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరించాలని అన్నారు. దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా ధ్రువ పత్రాలు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ డి.ఈ. సజ్జత్ భాషా, ఈ.ఈ. లక్ష్మీనారాయణ, ఎ.ఈ.ఈ. అనూష, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు బెల్లంపల్లి ఎక్సైజ్ కార్యాలయంలో సీజ్ వాహనాల వేలం

**బెల్లంపల్లి ఎక్సైజ్ ఇంద్రప్రసాద్**

**బెల్లంపల్లి, మహా:** బెల్లంపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ నేరాలలో పట్టుబడిన వాహనాలను ఈనెల 25వ తేదీశుక్రవారం రోజున ఎక్సైజ్ కార్యాలయంలో సంబంధిత 21 వాహనాలను వేలం వేస్తున్నట్లు బెల్లంపల్లి ఎక్సైజ్ సీఐ ఇంద్ర ప్రసాద్ వెల్లడించారు. 25వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు వేలంపాట నిర్వహించడం జరుగుతుం దని సంబంధిత వేలంలో పాల్గొనే వ్యక్తులు 50 శాతం వాహన విలువను చెల్లించి పాల్గొనాల్సి ఉంటుందని సంబంధిత సమాచారం కోసం, వాహనాలను పరిశీలించేందుకు ఆసక్తి కలిగిన వ్యక్తులు ఎక్సైజ్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# హోంగార్డ్ పదవీ విరమణ



**హన్మకొండ మహా;** సుదీర్ఘ కాలం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హోంగార్డ్ గా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన హోం గార్డ్ రవికుమార్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం సీపీ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ భవిష్యత్ లో ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని సిపి పదవి విరమణ చేసిన హోం గార్డ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏసీపీ నాగయ్య, ఆర్. ఐలు చంద్రశేఖర్, శ్రీధర్ పాల్గొన్నారు.

# కాచారం చెరువులో బీర్ల ప్రత్యేక పూజలు ..



**యాదాద్రి భువనగిరి ఆలేరు, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలోని చెరువులో బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు చేశారు.. చెరువు నుండి అలుగు పారుతున్న సందర్భంగా కొబ్బరికాయ కొట్టి గంగమ్మ తల్లీకి పూజలు చేసి పసుపు కుంకుమ పూలు చల్లారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో అన్ని చెరువులు, కుంటలు నింపి ఈ ప్రాంతాన్ని సశ్యస్యామల చేయడమే తన లక్ష్యమని అన్నారు. ఎమ్మెల్యే వెంట గ్రామస్థులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ముదిరాజ్ కులస్తులు వున్నారు

# గుంతల రోడ్డు పరిశీలించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**యాదాద్రి ఆలేరు, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులోని రైల్వే గేటు వద్ద అండర్ పాస్ కు రెండు వైపుల రోడ్డు దెబ్బతిని గుంతలమయమయింది... వర్షకాలం కావడం గుంతల్లో నీళ్ల నిలిచి ప్రయాణికుల ,వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కల్గుతున్నాయి అయితే బుధవారం నాడు ఆలేరు వచ్చిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆ రోడ్డులో ఆగి రోడ్డుపై గుంతలు పరిశీలించారు.. వెంటనే రోడ్డును మరమత్తు చేయాలని డీఈకి ఫోన్ చేసి చెప్పారు.. అనంతరం బీర్ల పౌండేషన్ అంబులెన్స్ డ్రైవర్ కరుణాకర్ కు మంజూరి అయిన ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేశారు... నిరంతరం బీర్ల పౌండేషన్ ద్వారా అత్య సర అంబులెన్స్ సేవలు చేస్తున్న కరుణాకర్ ఇంటి నిర్మాణానికి తన వంతగా ఆర్థిక సహాయం అందిస్తానని ఎమ్మెల్యే వెల్లడించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం వెంకటస్వామి, ఎజాజ్ ,మురళి తదితరులు ఉన్నారు.



# అమ్మవారిని దర్శించుకున్న మాజీ ప్రభుత్వ విప్ ఓదేలు

**మందమర్రి, మహా :** దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఆర్.కే.1ఏ సమీపంలోనీ "దుర్గాదేవి" అమ్మవారిని చెన్నూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ నల్లాల ఓదేలు మంగళవారం మూడవ రోజు సందర్భంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకి అర్చకులు, ఆలయ కమిటీ పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలు, పిల్లాపాపలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. దేశంలో అశాంతి, హింస పెరిగినప్పుడు దుష్ట సంహరణ ఎలా చేయాలో అలనాడే దేవతలు ప్రజలకు మార్గం చూపారని అన్నారు. ఇప్పటికీ ప్రజలు అదే మార్గంలో పయనిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు రఘునాథ్ రెడ్డి, నల్లాల సన్నీ, గాండ్ల సమ్మయ్య, ఆరుముళ్ళ పోశం, కె సుదర్శన్, జాడి శ్రీనివాస్, ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఆర్ ప్రతి రైతుకు అండగా ఉండి న్యాయం చేస్తాం

**ఆమనగల్లు మున్సిపాలిటీకి 10 కోట్లతో అభివృద్ధి పనులకు నిధులు**



**ఆమనగల్లు, మహా :** సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన ఉంటుందన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆమనగల్లు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రూ. 42 కోట్ల అభివృద్ధి పనులతో పాటు మరిన్ని అభివృద్ధి పనుల కోసం రూ.15 కోట్లు మంజూరుఅయినట్లు తెలిపారు. ఆమనగల్లును అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తామని హామీ ఇచ్చారు. కల్వకుర్తి మున్సిపాలిటీకి ధీటుగా ఆమనగల్లు మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆమనగల్లు మున్సిపాలిటీలో రూ. 32 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని, రూ. 10 కోట్లతో మున్సిపాలిటీలో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ఉంటాయని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్లమెంటు సభ్యులు మల్లు రవి హాజరు కానున్నారని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ సమస్యను రెండు నెలల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాలిటెక్నిక్ కళాశాల సొంత భవనాలకు పరిష్కారం చూపిస్తామన్నారు. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ గత ప్రభుత్వాలు బిజెపి, బీఆర్ఎస్ హయాంలోనే బీజం పడిందన్న విషయాన్ని రైతులు గ్రహించాలని తెలిపారు. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ లో భూములు కోల్పోతున్న ప్రతి రైతుకు అండగా ఉండి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన కొనసాగుతుందని, ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈకార్యక్రమంలో పీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మున్సిపాలిటీ కమీషనర్ శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ, జిల్లా నాయకులు గుర్రం కేశవులు, శ్రీనివాస్ రెడ్డి ,మండల అధ్యక్షులు జగన్, బిచ్య నాయక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ

**మంచిర్యాల, మహా :** 202526 విద్యా సంవత్సరంలో విదేశీ విద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కొరకు అర్హులైన అభ్యర్థుల ఎంపిక చేయడం కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ తెలిపారు. యు.ఎస్. ఎ., యు. కె., ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, జపాన్, సౌత్ కొరియా, న్యూజిలాండ్ విశ్వవిద్యాలయాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్, ప్రొఫెషనల్ కోర్సులలో చదవాలని ఆసక్తి కలిగిన షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు నవంబర్ 19వ తేదీ లోగా ఆన్ లైన్ లో www.telangana.epass.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఇక్కడ ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు జిల్లాకు చెందిన షెడ్యూల్డ్ కులముల వారై ఉండి, వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని, పి. జి. చదవడానికి గ్రాడ్యుయేషన్ లో 60 శాతం కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలని తెలిపారు. అక్కడ చదువుకునే విద్యార్థులకు టి.ఓ.ఈ.ఎఫ్.ఎల్./ ఐ.ఈ.ఎల్.టి.ఎస్./ జి.ఆర్.ఈ./ జి.ఎం.ఎ.టి. ఎక్కువ శాతం అర్హత, పాస్ పోర్ట్, వీసా కలిగి ఉండాలని, విదేశీ విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ పొంది ఉండాలని ఆయన వెల్లడించారు. ఒక కుటుంబం నుండి ఒక్కరికీ మాత్రమే ఈ పథకానికి అవకాశం ఉంటుందని చెప్పారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# దైవ కార్యం సన్మార్గానికి, ప్రశాంతతకు నిలయం



**టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్**

**ఆమనగల్లు, మహా:** కడ్తాల మండలం మైసిగండి లో ఇస్లావత్ శ్రీ శ్రీ తుల్జా భవాని మాత దేవాలయ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, యజ్ఞాలు, హోమాలు నిర్వహించారు. టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవాలయ అభివృద్ధి పనులకు ఇరవై ఐదు వేల రూపాయలు విరాళంగా పూజారి భీంజీ భగత్ కు ఇస్లావత్ వంశీయుల సమక్షంలో లో అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ చింతన భక్తి భావం తో మెలగాలని అప్పుడే మనిషికి ప్రశాంతతో పాటు మానసిక ఉల్లాసం ఉంటుందని మనిషి సన్మార్గం లో పయనించడానికి భక్తి భావం దోహద పడుతుందన్నారు. భక్తి భావం మనిషిని ఉన్నత శిఖరాలకు చేర్చి క్రమశిక్షణ తో మెలగడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హిరాసింగ్ నాయక్, యాదగిరి, తులసిరామ్, బిక్కు నాయక్, గోపాల్, జగన్, రాజు, రమేష్ , రతన్ నాయక్, రాము, సాయికుమార్ నాయక్ పాల్గొన్నారు.

# 1258 మంది సింగరేణి బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్లుగా మార్పు

**సింగరేణి సీఎండీ, ఎన్ బలరామ్ ఆదేశాల మేరకు ఉత్తర్వుల విడుదల**



**మంచిర్యాల, మహా :** సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లుగా చేరి భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ గనులు, సర్ఫేస్ లో విధులు నిర్వహిస్తూ 190/240 మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ అసిస్టెంట్ కేటగిరి 1గా మార్పులు చేసినట్లు సింగరేణి సీఎండీ, ఎన్ బలరామ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2024 డిసెంబర్ 31 క్రితం కార్మికులు సంవత్సరకాలం భూగర్భ గనుల్లో 190 మస్టర్లు, ఓపెన్ కాస్ట్ గనులు, భూ ఉపరితల విధులు (సర్ఫేస్)లో 240 మస్టర్లు పూర్తి చేసిన వారికి బదిలీ వర్కర్లు, జనరల్ అసిస్టెంట్ కేటగిరి 1 గా క్రమబద్ధీకరించడానికి యాజమాన్యం అంగీకరించిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన p వెల్లడించారు. ఈ క్రమబద్ధీకరణ విషయమై సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్, డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు లతో గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జరిపిన చర్చల అనంతరం యాజమాన్యం ఈ సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు అయినా పేర్కొన్నారు. పదోన్నతులు పొందే వారిలో ఏరియాల వారిగా రామగుండం2 ఏరియాలో 303 మంది బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి 1 గా క్రమబద్ధీకరించటం జరుగుతుందని తెలిపారు. అలాగే భూపాలపల్లి ఏరియాలో 250 మందికి, శ్రీరాంపూర్ ఏరియాలో 241 మందికి, రామగుండం3, అడ్రియాల ఏరియాలలో 167 మందికి, రామగుండం1 లో 156 మందికి, మందమర్రిలో 64 మందికి, కార్పొరేట్ లో 21 మందికి, కొత్తగూడెం ఏరియాలో 20 మందికి, మణుగూరు ఏరియాలో 19 మందికి, బెల్లంపల్లి ఏరియాలో 11 మందికి, ఇల్లందు ఏరియాలో ఆరుగురికి జనరల్ అసిస్టెంట్ కేటగిరి 1గా ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

# జీసీసీల రాజధానిగా హైదరాబాద్: మంత్రి శ్రీధర్ బాబు

## దేశంలోనే తొలి హెల్త్‌కేర్ జీసీసీ ప్రారంభం

## రూ.650 కోట్ల పెట్టుబడులు.. 3000 మందికి ఉద్యోగాలు




**హైదరాబాద్:** ఏడాది కాలంలోనే సుమారు 70కిపైగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను ఏర్పాటు కావడం జీవశాస్త్ర రంగంలో హైదరాబాద్ స్థానాన్ని మరింత సుస్థిరం చేసే అంశమని తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. దేశంలోనే మొట్టమొదటి హెల్త్‌కేర్ జీసీసీ 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్'ను ఆయన బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ భారత జీసీసీ రాజధానిగా ఎదుగుతోందని అన్నారు. హాస్పిటాలిటీ రంగంలో మొట్టమొదటి జీసీసీని ఇటీవలే ప్రారంభించామని, తాజాగా హెల్త్‌కేర్‌లోనూ మొట్ట మొదటి జీసీసీ ఇక్కడే ఏర్పాటు కావడం ఎంతైనా హర్షణీయమైన అంశమన్నారు. జీవశాస్త్ర రంగాల్లో హైదరాబాద్ ఎదుగుదల దశాబ్దాల క్రితం బల్క్ డ్రగ్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమల ఏర్పాటుతోనే మొదలైందని మంత్రి అన్నారు. అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం సుమారు 800 ఫార్మా కంపెనీలకు కేంద్రంగా నిలిచిందని వివరించారు. ఏపీఐలతోపాటు మందులు, బయలాజిక్స్, స్పెషాలిటీ మెడిసిన్స్, టీకాల తయారీ కేంద్రంగా ఎదిగిందని, ఈ రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని, స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు అందులో ఒకటి మాత్రమేనని తెలిపారు. ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల నిర్వహణలో అపారమైన అనుభవం కలిగిన హెచ్‌సీఏ హెల్త్ కేర్ హైదరాబాద్‌లో తన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేయడం ప్రభుత్వ సానుకూల విధానాలకు లభించిన మద్దతుగా భావిస్తున్నట్లు తెలిపారు. వైద్యం చౌకగా, అందరికీ అందుబాటులో ఉండేలా ఉండాలన్నది ప్రభుత్వ ప్రయత్నమని, ఈ దిశగా హెచ్‌సీఏ హెల్త్‌కేర్ నుంచి ఏ రకమైన సహాయ సహకారాలనైనా తీసుకునేందుకు సిద్ధమని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నైపుణ్యంగల మానవ వనరులు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు ఉన్న హైదరాబాద్ భవిష్యత్తులో అంతర్జాతీయ ఆరోగ్య సేవలకు ఒక చుక్కానిలా నిలవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ ఐటీ కారిడార్‌లోని సత్వా నాలెడ్జ్ పార్క్‌లో ఏర్పాటైన ఈ జీసీసీ అమెరికా, యూకేల్లోని 192 ఆసుపత్రులు, 2500కు పైచిలుకు ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన కార్యకలాపాలను నిర్వహించనుంది. నాలుగు అంతస్తుల్లో సుమారు 4.28 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించిన ఈ జీసీసీపై సుమారు రూ.650 కోట్ల పెట్టుబడులు పెడుతున్నట్లు సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్ తెలిపారు. ప్రస్తుతం 1200 మంది ఉద్యోగులు ఇక్కడి నుంచి ఐటీ, ఫైనాన్స్, సప్లై చెయిన్ మేనేజ్మెంట్ విభాగాల కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, ఏడాదిలోపు ఉద్యోగుల సంఖ్యను మూడు వేలకు చేరుస్తామని తెలిపారు. హెచ్‌సీఏ హెల్త్‌కేర్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ అతుల్ కపూర్ మాట్లాడుతూ ఆరోగ్య సేవలను మరింత విస్తృతం చేసేందుకు, నాణ్యమైన సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ఈ జీసీసీ ఉపయోగపడుతుందన్నారు. అంతకుముందు తెలంగాణ రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, లైఫ్‌సైన్సెస్ బోర్డు ఛైర్మన్ శక్తి నాగప్పన్, హెచ్‌సీఏ హెల్త్ కేర్ ఉన్నతాధికారులు పలువురు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# బీఎస్ఎన్ఎల్ బంపర్ ఆఫర్

### నెలకు రూ.299తో ఫైబర్ ప్లాన్స్

**రామగిరి (నల్లగొండ):** బీఎస్ఎన్ఎల్ నుంచి ఇంటర్నెట్, టీవీ వినియోగదారులకు అతి తక్కువ ధరలో ఆకర్షణీయమైన ఫైబర్ ప్లాన్స్ విడుదల చేసినట్లు ఉమ్మడి జిల్లా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పి. వెంకటేశం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిజిటల్ భారత్‌లో భాగంగా వినియోగదారులకు ఇంటర్నెట్, టీవీ ఛానెళ్లు, ల్యాండ్‌లైన్ ఫోన్ కనెక్షన్‌ను కేవలం నెలకు రూ.299కి అందించనున్నట్లు తెలిపారు. దీంట్లో 460 టీవీ ఛానెళ్లు, 20 ఎంబీపీఎస్ ఇంటర్నెట్ 500జీబీ డేటా, ఉచిత అన్‌లిమిటెడ్ కాల్స్ కూడా ఉంటాయని పేర్కొన్నారు. 6 నెలలు, వార్షిక ప్లాన్స్ అందుబాటులో ఉన్నాయని.. మరిన్ని వివరాలకు బీఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ సెంటర్ నంబర్ 18004444ను సంప్రదించవచ్చని సూచించారు.

# తెలంగాణలో కోకాకోలా కొత్త ప్లాంట్




తెలంగాణ పారిశ్రామిక విభాగంలో వ్యవసాయ రంగానికి ఊతం ఇచ్చేలా సాఫ్ట్‌డ్రింక్స్ తయారీ దిగ్గజం కోకాకోలాచర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ కంపెనీ రూ.2,398 కోట్లు పెట్టుబడితో రాష్ట్రంలో అత్యాధునిక తయారీ కర్మాగారాన్ని ఏర్పాటు చేయనుందని చెప్పారు. ఇటీవల పారిశ్రామిక ప్రోత్సాహంపై జరిగిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో ఈమేరకు ఆయన ప్రకటన చేశారు. పారిశ్రామిక వృద్ధి ద్వారా అధిక విలువ కలిగిన పెట్టుబడులను ఆకర్షించడానికి, రాష్ట్రంలో ఉపాధిని సృష్టించడానికి తెలంగాణ(Telangana) ప్రభుత్వం చేపట్టిన విస్తృత ప్రయత్నంలో ఈ చర్య భాగమన్నారు. అనేక పండ్ల ఆధారిత పానీయాల్లో కీలకంగా ఉన్న మామిడి, నారింజకు స్థిరమైన డిమాండ్ అందించడం ద్వారా కోకాకోలా ఫెసిలిటీ స్థానిక రైతులకు గణనీయంగా ప్రయోజనం చేకూరుస్తుందని కంపెనీ తెలిపింది. ఈ సమావేశంలో ఆమోదించిన మరో రెండు ప్రధాన ప్రతిపాదనలతో పాటు కోకాకోలా భవిష్యత్తులో రూ.3,745 కోట్ల పెట్టుబడిని సూచిస్తుందని, రాష్ట్రంలో 1,500 కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయని మంత్రి హైలైట్ చేశారు. ఈ సమావేశంలో భాగంగా తోషిబా ట్రాన్స్ మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ తెలంగాణలో గ్యాస్ఇన్సులేటెడ్ స్విచ్ గేర్, బుషింగ్స్ కోసం రూ.562 కోట్ల ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు చెప్పారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏరోస్పేస్, రక్షణ రంగాలను హైలైట్ చేస్తూ హైదరాబాద్‌లోని మహేశ్వరంలో రూ.785 కోట్ల విలువైన డ్రోన్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని జేఎస్‌డబ్ల్యూ యూఏవీ లిమిటెడ్ యోచిస్తున్నట్లు చెప్పారు.

# అవుట్‌డోర్ ఫొటోగ్రఫీ కోసం కొత్త ఉత్పత్తులు



స్మార్ట్‌ఫోన్ల నుంచి పోటీ ఉన్నా ప్రఖ్యాత జపనీస్ కెమెరా తయారీ కంపెనీ ఓఎం సిస్టమ్ (గతంలో ఒలింపస్) భారత మార్కెట్‌లోకి తిరిగి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. అవుట్‌డోర్ ఫొటోగ్రాఫర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన కొత్త శ్రేణి ఉత్పత్తులను ప్రారంభించే ప్రణాళికలతో వస్తున్నట్లు కంపెనీ తెలిపింది. భారత్‌లో ఫొటోగ్రఫీ మార్కెట్‌లో తిరిగి తన వాటాను పొందాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. కంపెనీ తీసుకురాబోయే కెమెరా ఉత్పత్తులు ముఖ్యంగా వన్యప్రాణుల ఫొటోలు, ప్రయాణాలు, కంటెంట్ క్రియేటర్లకు ఎంతో తోడ్పడుతాయని స్పష్టం చేసింది. ఓఎం సిస్టమ్ వేగంగా విస్తరిస్తున్న బహిరంగ ఫొటోగ్రఫీ విభాగంపై దృష్టి సారించింది. అందులో భాగంగా తాజాగా ఓఎం5 మార్క్ 2 మిర్రర్ లెస్ కెమెరా, ఎంజుయికో డిజిటల్ ఈడీ 50200ఎంఎం F2.8 IS PRO లెన్స్‌తోపాటు, అవుట్‌డోర్ ఫొటోగ్రఫీ కోసం ప్రీమియం ఇమేజింగ్ ఉత్పత్తులను అందించే దిశగా పని చేస్తున్నట్లు తెలిపింది. ఏపీఏసీ హెడ్, మేనేజింగ్ డైరెక్టర్ వివేక్ హండూ ఒక ప్రకటనలో మాట్లాడుతూ..'వినియోగదారులకు ఫొటోగ్రఫీ పట్ల లోతైన అభిరుచి ఏర్పడుతున్నప్పుడు సహజంగా స్మార్ట్‌ఫోన్లలోని పరిమితులను అధిగమించి కెమెరాలను ఎంచుకుంటారు. ఓఎం సిస్టమ్ అధునాతన ఆప్టిక్స్, క్లాస్‌లీడింగ్ స్టెబిలైజేషన్, వినూత్న డిజైన్లతో ఉత్పత్తులను అందిస్తుంది' అన్నారు.

# భారీ నౌకల తయారీకి ఇన్‌ఫ్రా హోదా




మేకిన్ ఇండియా నినాదంలో భాగంగా దేశీయంగా భారీ నౌకల తయారీని మరింతగా ప్రోత్సహించే దిశగా ఈ పరిశ్రమకు మౌలిక రంగ హోదాను కల్పిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇన్‌ఫ్రాలో భాగమైన రంగాల మాస్టర్ లిస్ట్‌లో రవాణా, లాజిస్టిక్స్ కేటగిరీలో దీన్ని కూడా చేర్చింది. ఈ మేరకు సెప్టెంబర్ 19న ఆర్థిక శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ప్రకారం 10,000 పైగా టన్నుల స్థూల టన్నేజ్ ఉండి, భారతీయ ఓనర్‌షిప్, జెండా గల వాణిజ్య నౌకలకు ఇన్‌ఫ్రా హోదా లభిస్తుంది. అలాగే దేశీయంగా తయారై, భారతీయ ఓనర్‌షిప్, ఫ్లాగ్‌తో 1,500 పైగా స్థూల టన్నేజీ గల వాణిజ్య నౌకలు కూడా ఈ కేటగిరీ కింద వస్తాయి. ఇన్‌ఫ్రా హోదా గల పరిశ్రమల్లోని సంస్థలకు ..రుణాల సమీకరణకు సంబంధించి వెసులు బాట్లు లభిస్తాయి. పన్నులపరమైన రాయితీలు మొదలైన ప్రయోజనాలు కూడా ఉంటాయి.



## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



# జెలెన్‌స్కీ రివర్స్ గేర్..

## ట్రంప్‌కు షాక్.. భారత్ సపోర్ట్‌పై కీలక వ్యాఖ్యలు



భారత్‌పై అమెరికా సుంకాల విధింపును సమర్థించిన ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లోదిమిర్ జెలెన్‌స్కీ.. యూటర్న్ తీసుకున్నారు. ఈ క్రమంలో.. రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేస్తూ యుద్ధానికి భారత్ వనరులు అందిస్తోందన్న ట్రంప్ విమర్శలను ఆయన తప్పుబట్టారు. ఒకవైపు ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ట్రంప్ జెలెన్‌స్కీపై ప్రశంసలు గుప్పించిన వేళ.. ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం. రష్యాఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో.. భారత్ రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేస్తూ యుద్ధానికి వనరులు అందిస్తోందని ఐక్యరాజ్య సమితి సాధారణ అసెంబ్లీ వేదికగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపణలు గుప్పించారు. అయితే ఈ ఆరోపణలపై ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జెలెన్‌స్కీ ఖండించారు. భారత్ మావైపే ఉంది అంటూ అంటూ కీలక వ్యాఖ్యలే చేశారాయన. ట్రంప్ వ్యాఖ్యలను ఖండిస్తూ జెలెన్‌స్కీ.. ''ఇంధన రంగంలో కొన్ని సమస్యలు ఉన్నా.. భారత్ ఈ యుద్ధంలో ఉక్రెయిన్‌కు మద్దతు ఇస్తోంది. భారత్‌ను వదిలిపెట్టడం అంటే అది పెద్ద పొరపాటే అవుతుంది. భారత్ ఎప్పటికీ పశ్చిమ దేశాలతో బలమైన సంబంధాలు కలిగి ఉండాలి'' అని అభిప్రాయపడ్డారు. అదే సమయంలో అమెరికా, యూరప్ దేశాలకూ ఆయన ఓ కీలక సూచన చేశారు. ''భారత్‌తో వ్యూహాత్మక సంబంధాలను మరింత బలపరుచుకోవాలి. ఇంధన సంబంధాల విషయంలో భారత్‌కు సరైన పరిష్కారాలను అందించాలి'' అని సూచించారు. ఇదిలా ఉంటే.. షాంగై సదస్సు సమయంలో ఇదే జెలెన్‌స్కీ భిన్నంగా స్పందించడం తెలిసిందే. భారత్‌పై ట్రంప్ సుంకాలు విధించడం సరైందేనంటూ అన్నారాయన. ''రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తున్న భారత్‌తోసహా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ సుంకాలు విధించడం సబబే. రష్యా ఇంధన వాణిజ్యమే పుతిన్‌కి ఉక్రెయిన్‌పై ప్రయోగిస్తున్న ఆయుధం. అందుకే రష్యా నుంచి ఎగుమతులను అడ్డుకోవాల్సిందే'' అని అన్నారు. పనిలో పనిగా.. రష్యాతో ఇంధన వాణిజ్యాన్ని కొనసాగిస్తున్న తమ యూరోపియన్ మిత్రదేశాలపై కూడా జెలెన్‌స్కీ విమర్శలు గుప్పించారు. ''యూరోపియన్ల పట్ల ట్రంప్ వైఖరి సరైనదిగా తాను భావిస్తున్నా. యుద్ధంలో పుతిన్‌పై అదనపు ఒత్తిడి అవసరం. ఈయూ భాగస్వామ్య పక్షాలలో కొన్ని రష్యా నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు కొనసాగిస్తున్నాయి. ఇది ఏమాత్రం సమంజసం కాదు. ఆ దేశాలు రష్యా నుంచి ఎటువంటి ఇంధనాన్ని కొనుగోలు చేయరాదు'' అని అన్నారు. ఆ సమయంలో.. భారత ప్రధాని మోదీతో ఫోన్‌లో మాట్లాడిన కొన్నిగంటలకే జెలెన్‌స్కీ అలా మాట్లాడడం గమనార్హం. ఇక.. యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ, భారత్, చైనాలు రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేస్తూ యుద్ధానికి నిధులు సమకూరుస్తున్నాయని, భారత్‌పై 25% పెనాల్టీ సుంకాలు విధించడాన్ని సమర్థిస్తూ సరైన చర్య అని పేర్కొన్నారు. అదే సమయంలో రష్యాను కాగితం పులిగా అభివర్ణించిన ఆయన.. జెలెన్‌స్కీపై ప్రశంసలు గుప్పించారు. అలాగే రష్యా విమానాలు నిబంధలను ఉల్లంఘిస్తున్నాయని, నాటో దేశాలు వాటిని కూల్చేయాలంటూ సంచలన వ్యాఖ్యలే చేశారు.

# రష్యా, చైనాలతో భారత్‌కు పోలిక లేదు

### ఫిన్ ల్యాండ్ అధ్యక్షుడు



**హెల్సింకి:** భారతదేశం.. రష్యా, చైనాల మాదిరి కాదని..అదొక అభివృద్ధి చెందుతున్న సూపర్ పవర్ అని ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ పేర్కొన్నారు. రష్యాఉక్రెయిన్ సంఘర్షణను పరిష్కరించడంలో భారతదేశ భౌగోళిక, రాజకీయ పాత్రను, శాంతి చర్చలలో భాగస్వామ్యాన్ని ఆయన వివరించారు. సాంకేతిక, వాణిజ్యంలో సహకారం ద్వారా భారత్ ఫిన్లాండ్ సంబంధాలను బలోపేతం చేయడానికి మద్దతు పలుకుతున్నట్లు తెలిపారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ భారతదేశ అభివృద్ధిని కొనియాడుతూ పాశ్చాత్య దేశాలు ఆ దేశంతో మరింత సన్నిహితంగా మెలగాలని కోరారు. బ్లూమ్‌బెర్గ్ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ భారతదేశం, రష్యా, చైనా మధ్య పెరుగుతున్న సమన్వయంపై తన అభిప్రాయం వ్యక్తం చేశారు. భారతదేశం అటు యూరోపియన్ యూనియన్‌కు, ఇటు యునైటెడ్ స్టేట్స్‌కు సన్నిహిత మిత్రదేశం. అందుకే రష్యా, చైనా దేశాల జాబితాలో భారత్‌ను చేర్చనన్నారు. భారతదేశం ఒక అభివృద్ధి చెందుతున్న సూపర్ పవర్. అందుకే పశ్చిమ దేశాలు భారతదేశంతో కలిసి పనిచేయడం చాలా ముఖ్యమని అన్నారు. రష్యా చైనా ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉన్నాయని భావిస్తున్నానని, 1990ల ప్రారంభంలో చైనారష్యా ఒకే పరిమాణంలో ఆర్థిక వ్యవస్థలను కలిగి ఉన్నాయన్నారు. అయితే ఇప్పుడు చైనా 10 రెట్లు వృద్ధి సాధించింది. ఇప్పుడు రష్యా నుంచి చమురు,గ్యాస్ కొనుగోలు, సాంకేతిక మార్పిడితో పరస్పర సహకారం అందిస్తోంది. ఇది రష్యా యుద్ధ తంత్రానికి అవకాశం కల్పిస్తుంది. అందుకే ఆ దేశాల మధ్య దగ్గరి సంబంధం ఉన్నదని ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ పేర్కొన్నారు. భారతదేశంతో ఇతర దేశాల భాగస్వామ్యం కోసం ఫిన్లాండ్ పిలుపు నివ్వడం ఇది మొదటిసారి కాదని, అంతకుముందు, హెల్సింకి సెక్యూరిటీ ఫోరం 2025లో కోరామన్నారు. తాను ఇటీవల ప్రధాని మోదీతో ఉక్రెయిన్ పరిస్థితి గురించి మాట్లాడానని, తొలుత కాల్పుల విరమణ అవసరమని, ఆ తర్వాతనే శాంతి చర్చలను ప్రారంభించగలమని మోదీ పేర్కొన్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌లు హాజరైన షాంఘై సహకార సంస్థ (ఎసీసీఓ)సమ్మిట్‌కు హాజరయ్యారని, ఆ సమయంలో వారి మధ్య స్నేహాన్ని ప్రపంచమంతా చూసిందన్నారు.

# నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలను ప్రకటించిన ఈసీఐ




**న్యూఢిల్లీ:** జమ్ముకశ్మీర్‌లో 2021 నుండి ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలను భర్తీ చేయడానికి ద్వైవార్షిక ఎన్నికలను అక్టోబర్ 24న నిర్వహించనున్నట్లు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) బుధవారం ప్రకటించింది. పోలింగ్ ముగిసిన గంట తర్వాత అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపింది. జమ్ముకశ్మీర్‌లోని నాలుగు కేంద్రపాలిత ప్రాంతాలలో అసెంబ్లీ ఎన్నికలు జరిగిన దాదాపు సంవత్సరం తర్వాత ఇప్పుడు రాజ్యసభ ఎన్నికలు జరనున్నాయి. గులాం నబీ ఆజాద్, నజీర్ అహ్మద్ లావేల పదవీకాలం 2021, ఫిబ్రవరి 15తో ముగిసింది. నాటి నుంచి పార్లమెంటు ఎగువ సభలో ఈ కేంద్రపాలిత ప్రాంతం ప్రాతినిధ్యం వహించలేదు. మరో ఇద్దరు సభ్యులైన ఫయాజ్ అహ్మద్ మీర్, షంషేర్ సింగ్ మన్హాస్ కూడా అదే ఏడాది ఫిబ్రవరి 10న తమ పదవీకాలాన్ని పూర్తి చేశారు. జమ్ముకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం ప్రస్తుత జమ్ము కశ్మీర్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నలుగురు రాజ్యసభ సభ్యులు జమ్ముకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతానికి కేటాయించిన సీట్లను భర్తీ చేయడానికి ఎన్నికైనట్లు గుర్తింపు పొందుతారు. ఖాళీలు ఏర్పడే సమయంలో ఎన్నికలు నిర్వహించడానికి అవసరమైన ఓటర్ల సంఖ్య లేకపోవడంతో సిట్టింగ్ సభ్యుల పదవీకాలం ముగిసినప్పటి నుండి ఈ నాలుగు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. కాగా పంజాబ్‌కు చెందిన ఒక రాజ్యసభ స్థానానికి కూడా ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు పోల్ బాడీ ప్రకటించింది. ఓటింగ్, కౌంటింగ్ అక్టోబర్ 24న జరగనుంది. ఆప్ ఎంపీ సంజీవ్ అరోరా రాజీనామా చేసిన తర్వాత పంజాబ్‌లోని ఒక రాజ్యసభ స్థానం ఖాళీ అయ్యింది. పంజాబ్ అసెంబ్లీకి ఎన్నికైన తర్వాత ఆయన రాజీనామా చేశారు. ఆయన రాజ్యసభ పదవీకాలం 2028 ఏప్రిల్ 9న ముగియనుంది.

# భారీగా మావోయిస్టుల లొంగుబాటు



రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్‌లో 71 మంది మావోయిస్టులు బుధవారం లొంగిపోయారు. దంతెవాడ జిల్లా ఎస్పీ గౌరవ్ రాయ్ సమక్షంలో లొంగిపోయిన ఈ మావోయిస్టులలో 50మంది పురుషులు, 21మంది మహిళలు ఉన్నారని సమాచారం. లొంగిపోయిన మావోయిస్టులలో 30 మందిపై రూ.64లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లు ముమ్మరంగా అమలు చేయడం, దీనికితోడు ప్రభుత్వ పునరావాస విధానం అమలు అవుతున్నందున నక్సల్స్ కార్యకలాపాలు పూర్తిగా తగ్గిపోతున్నట్లు బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ పేర్కొన్నారు. మావోయిస్టుల ఏరివేతను కేంద్ర ప్రభుత్వం మరింత ముమ్మరం చేస్తుండడంతో మావోయిస్టులు లొంగిపోతున్నారన్నారు. లొంగిపోయిన మావోయిస్టులు గతంలో పలు విధ్వంసక సంఘటనలలో పాల్గొన్నారని బస్తర్ ఐజీ వివరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి పునరావాసం కల్పిస్తామన్నారు. మావోయిస్టులు హింసాయుత విధానాలు వీడేలా చేయడమే తమ ఉద్దేశమని, జనజీవన స్రవంతిలో కలిసే మావోయిస్టులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో ఇద్దరు.. జార్ఖండ్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి.. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో ప్రస్తుతం భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. ఈ సందర్భంగా దండకారణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. అలాగే జార్ఖండ్‌లో కూడా భద్రతా బలగాలకు, మావోయిస్టుల మధ్య కాల్పులు జరగగా, ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు.





## అనంతికకు సందీప్ రెడ్డి గోల్డెన్ ఛాన్స్

మ్యాడ్ సినిమాతో అనంతిక సనీల్ కుమార్ టాలీవుడ్‌లో పాపులర్ అయింది.. అయితే, 8 వసంతాలు సినిమాతో ఆమె క్రేజ్ మరింత పెరిగింది. ఈ మూవీలో ఆమె నటించిన తీరు చాలామందిని ఆకట్టుకుంది. 19 ఏళ్లకే కరాటే, కళరిపయట్టు, కత్తిసాము వంటి విద్యల్లో నైపుణ్యం పొందిన ఈ కేరళ బ్యూటీకి దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా మరో ఛాన్స్ ఇవ్వనున్నారని తెలుస్తోంది. సందీప్ రెడ్డి సొంత నిర్మాణ సంస్థ భద్రకాళి పిక్చర్స్‌పై ఇప్పటికే అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాలు భారీ విజయాన్ని అందుకున్నాయి. ఇప్పుడు అనంతిక సనీల్ కుమార్‌తో ఒక ప్రాజెక్ట్‌ను ప్లాన్ చేస్తున్నారట.. అయితే, ఈ చిత్రానికి సందీప్ నిర్మాతగా మాత్రమే ఉండనున్నారు. ఈ సినిమాతో వేణు అనే కొత్త దర్శకుడుని ఆయన పరిచయం చేయనున్నారని సమాచారం. ఈ మూవీ తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో సాగే ఒక చక్కటి ప్రేమకథగా ఉండనుందని టాక్. ఈ చిత్రంలో సుమంత్ ప్రభాస్ హీరోగా నటిస్తున్నారట. 'మేం ఫేమస్' చిత్రంతో ఆయన గుర్తింపు తెచ్చుకున్నారు.

## రామ్ రాసిన పాట భాగ్యశ్రీ నోట

యువతలో ప్రత్యేకమైన క్రేజ్ సంపాదించుకున్న కథానాయిక భాగ్యశ్రీ బోర్సే. రవితేజ 'మిస్టర్ బచ్చన్' చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ అందాలభామ రీసెంట్‌గా విజయ్ దేవరకొండతో 'కింగ్డమ్' మూవీలో మెరిశారు. ప్రస్తుతం రామ్ పోతినేని నటిస్తున్న 'ఆంధ్రా కింగ్ తాలూకా'లో నటిస్తున్నారు. మహేశ్‌బాబు.పి దర్శకుడు. వచ్చే నెల 28న సినిమా విడుదల కానుంది. ఇదిలా వుంటే.. ఈ సినిమాకోసం హీరో రామ్ కవిగా మారారు. ఈ సినిమాలో ఆయన ఓ పాట స్వయంగా రాశారు. అనిరుధ్ ఆ పాటను స్వరపరిచారు. ఇప్పటికే ఆ పాట చార్ట్ బస్టర్‌గా నిలిచింది. యువతను కూడా ఆకట్టుకున్నది. విశేషమేంటంటే.. ఈ పాటను రీసెంట్‌గా భాగ్యశ్రీ బోర్సే స్వయంగా ఆలపించింది. బ్యాగ్రౌండ్‌లో ఈ మెలోడీ ప్లే అవుతుంటే.. ఈ పాటలోని లిరిక్స్‌ని అందంగా ఆలపించారు భాగ్యశ్రీ బోర్సే. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో వైరల్ అవుతున్నది. రామ్, భాగ్యశ్రీ బోర్సే రిలేషన్‌లో ఉన్నట్టు గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రామ్ రాసిన పాటను భాగ్యశ్రీ పాడటం హాట్ టాపిక్‌గా మారింది.





# రిలీజ్‌కి ముందే ప్రాఫిట్స్‌లో భారీ లాభాలు!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మోస్ట్ అవైటెడ్ మూవీ OG (ఓజి) మరోసారి టాలీవుడ్ మార్కెట్‌ను షేక్ చేసింది. గత కొన్నేళ్లుగా ఏ సినిమా చూసినా ఇంత స్థాయి హైప్, బజ్ కనిపించలేదు. ట్రైలర్, టీజర్, సాంగ్స్‌తోనే రికార్డులు క్రియేట్ చేసిన OG సినిమా... రిలీజ్‌కి ముందే భారీ బిజినెస్ చేసి అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. OG సినిమాకు వర్క్‌అవుట్ అయిన ఓ మేజర్ అసెట్ అంటే అది థమన్ మ్యూజిక్, పవన్ ఇమేజ్. ఈ రెండు కలిసే సినిమాను దాదాపు రూ.175 కోట్ల థియేట్రికల్ బిజినెస్ స్థాయికి తీసుకెళ్లాయి. అన్ని ఏరియాల్లో రికార్డు స్థాయిలో రేట్లకు రైట్స్ అమ్ముడుపోయిన OG... పవన్ కెరీర్‌లో హయ్యెస్ట్ ప్రీరిలీజ్ బిజినెస్ సాధించిన సినిమాగా నిలిచింది.

నాన్‌థియేట్రికల్ బిజినెస్ ఏకంగా రూ.120 కోట్లు జరిగినట్టు తెలుస్తుంది. ఇక OTT, డబ్బింగ్, ఆడియో రైట్స్ రేట్లు వింటే మీరు ఆశ్చర్యపోవాల్సిందే . OTT రైట్స్ రూ. 80 కోట్లుకి ఓ ప్రముఖ స్ట్రీమింగ్ ప్లాట్ ఫామ్ కొన్నట్లు సమాచారం. హిట్ అయితే అదనపు డీల్ ఉందట. ఆడియో రైట్స్, రూ. 16 కోట్లు, హిందీ డబ్బింగ్ రైట్స్ రూ. 16 కోట్లు, శాటిలైట్ హక్కులు ఇంకా అమ్మలేదు కానీ రిలీజ్ తర్వాత రూ. 10 కోట్లకు పైగా ఆఫర్లు వచ్చే అవకాశం ఉందంటున్నారు. మొత్తం నాన్‌థియేట్రికల్ బిజినెస్ దాదాపు రూ.120 కోట్లు జరిగిందని అంటున్నారు. ఇక OG మొత్తం బిజినెస్ రూ.295 కోట్లు అని టాక్. థియేట్రికల్ (₹175Cr) + నాన్ థియేట్రికల్ (₹120Cr) మొత్తంగా ₹295 కోట్ల బిజినెస్.

OG బడ్జెట్ సుమారుగా రూ.200 కోట్లు అని పరిశ్రమలో టాక్. ఈ లెక్కన చూసుకుంటే OG సినిమాకు రిలీజ్‌కి ముందే దాదాపు రూ.95 కోట్ల లాభాలు వచ్చాయన్నమాట. పవన్ కళ్యాణ్ కెరీర్‌లోనే ఇది ఓ పవర్ ఫుల్ రికార్డ్. ఇక OG పై ఉన్న మాస్ మేనియా చూస్తే.. సినిమా విడుదలైన రోజు పండగ వాతావరణం కనిపించేలా ఉంది.. ఒక్క హైదరాబాద్‌లోనే 550 షోలు హౌస్‌ఫుల్ కావడం, దేశవ్యాప్తంగా థియేటర్స్ అన్ని కూడా OG స్పెషల్ షోస్‌తో నిండిపోవడం చూస్తే ఈ మూవీ అనేక రికార్డులు తిరగరాయడం ఖాయం అంటున్నారు.. రిపోర్ట్స్ ప్రకారం OG అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారా మొదటి రోజే రూ.60 కోట్లు గ్రాస్ వచ్చిందన్న టాక్ వినిపిస్తోంది.

## మండోదరిగా పూనమ్ పాండే..

ప్రతి ఏడాది ఢిల్లీలో ప్రతిష్ఠాత్మకంగా జరిగే లవ్ కుశ్ రామ్‌లీలా ప్రదర్శన వివాదంలో చిక్కుకుంది. రావణుడి భార్య మండోదరి (రావణుడి భార్య) పాత్ర కోసం బాలీవుడ్ వివాదాస్పద నటి పూనం పాండే(Poonam Pandey)ను ఎంపిక చేయడంతో బీజేపీ, విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) అభ్యంతరం తెలిపాయి. ఆమెను ఈ పాత్ర నుంచి తొలగించాలని డిమాండ్ చేయడంతో లవ్ కుశ్ రామ్‌లీలా కమిటీ నిర్వాహకులు పూనమ్ పాండేను తొలగిస్తున్నట్లు ప్రకటించారు.

బీజేపీ అధికార ప్రతినిధి ప్రవీణ్ శంకర్ కపూర్ , వీహెచ్‌పీ ప్రాంతీయ ప్రతినిధి సురేంద్ర జైన్ రాంలీలా కమిటీకి ఒక లేఖ రాశారు. పూనమ్ పాండేను పౌరాణిక ఇతిహాసంలో నటించడం వల్ల ప్రజల మతపరమైన మనోభావాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. తరచూ వివాదాస్పదంగా ఉండే నటిని మండోదరి పాత్ర కోసం ఎంపిక చేయడం ఎంతమాత్రం కరెక్ట్ కాదని, తక్షణమే ఈ నిర్ణయాన్ని మార్చుకోవాలని బీజేపీ నేతలతో పాటు హిందూ సంఘాలు డిమాండ్ చేశాయి. పూనం పాండే తన సోషల్ మీడియాలో షేర్ చేసే ఫోటోలతో పాటు కొన్ని వీడియోలతో వివాదాల్లో నిలుస్తుంటారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మందితో పాటు యువత చూసే ఈ పవిత్ర కార్యక్రమానికి ఆమెను దూరంగా ఉంచడం మంచిదని పేర్కొన్నారు.

కాన్స్టిట్యూషనల్ క్లబ్ ఆఫ్ ఇండియాలో జరిగిన విలేకరుల సమావేశంలో లవ్ కుశ్ రామ్‌లీలా కమిటీ అధ్యక్షుడు అర్జున్ కుమార్ మాట్లాడుతూ.. ఒక కళాకారుడిని వారి గతాన్ని బట్టి కాకుండా వారి పనిని బట్టి అంచనా వేయాలన్నారు. ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని పూనమ్ పాండేను మండోదరి పాత్ర నుంచి తొలగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో ఆమె పట్ల అగౌరవంగా ఎవరూ చూడకూడదని పేర్కొంది. మండోదరి పాత్రలో నటించాలని ఆమె కూడా ఎంతో ఆసక్తిగా ఎదురు చూసింది. అందుకోసం కొద్దిరోజులుగా ఉపవాసంతో పాటు చాలా నియమాలు పాటించిందని ఆయన గుర్తు చేశారు. కానీ, లవ్ కుష్ రామ్‌లీలా కమిటీ మాత్రం ప్రజల మతపరమైన భావాలను ఎప్పుడూ గౌరవిస్తుంది.

దేశ రాజధాని ఎర్రకోట వద్ద ప్రతి ఏడాది ప్రతిష్ఠాత్మకంగా జరిగే లవ్ కుశ్ రామ్‌లీలా ప్రదర్శన అనేది ఢిల్లీలో జరిగే ఒక ముఖ్యమైన సాంస్కృతిక కార్యక్రమం. ఇక్కడ నవరాత్రులు, దసరా వేడుకలు ఘనంగా జరుగుతాయి. ఈ క్రమంలోనే రామాయణం కథను ప్రదర్శిస్తారు. ఈ కార్యక్రమానికి చాలా మంది బాలీవుడ్ మరియు టీవీ ప్రముఖులు, అలాగే అధిక సంఖ్యలో ప్రజలు హాజరవుతారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, భారీ లైటింగ్, 3డి ప్రాజెక్షన్లు, ఇతర విజువల్ ఎఫెక్ట్స్ ఈ ప్రదర్శనను మరింత ఆకట్టుకునేలా చేస్తాయి.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020,
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com